

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా..
అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి
అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం..
సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా..
అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ
తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి
కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 146 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 2 జూన్ 2026 | వెల : 4/-



## ధాన్యం కొనకపోతే కేంద్రంపై

# యుద్ధమే

### తండాలు, గూడెల్లో ఉన్న ఆదివాసీలకు వంద శాతం ఇల్లు ఇవ్వాలని సీఎం

- వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధమే
- కాగజ్‌నగర్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- గూడెం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని హామీ
- తల తాకట్టు పెట్టైనా నిధులు ఇస్తా
- సేకరించిన ధాన్యం కొనకపోతే కేంద్రంపై యుద్ధమేనని ప్రకటన

హైదరాబాద్

రబీ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇవాళ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించిన సీఎం.. కోఠారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. అర్హులైన అందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పైలాన్?ను ఆవిష్కరించారు. నెలరోజుల్లో ఇల్లు నిర్మాణం చేసుకొనేలా కొత్త టెక్నాలజీ తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. అనంతరం కాగజ్?నగర్? సభకు హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లాకు గతంలో అన్యాయం జరిగిందని, తాను సీఎం అయ్యాక జిల్లాను అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చామని.. అందులో భాగంగానే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మహిళ ఆత్మగౌరవమన్న సీఎం.. గూడెల్లో ఉన్న పేదలకు 21 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని కొందరు చెప్పారని.. తండాలు, గూడెల్లో ఉన్న ఆదివాసీలకు వందకు వంద శాతం ఇల్లు ఇవ్వాలని ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని స్పష్టం చేశారు. గూడెల్లో గుడిసెలు ఉండకూడదని, పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికష్టాలున్న ఇందిరమ్మ బిల్లు గంట కూడా - మిగతా3లో

## పారదర్శకతే లక్ష్యం..

- టీజీపీఎస్సీలో కీలక సంస్కరణలు
- టీజీపీఎస్సీలో ఇకపై అన్ని పరీక్షలు కంప్యూటర్ ఆధారితంగానే
- ఓఎంఆర్ కంటే కంప్యూటర్ విధానమే అత్యంత సురక్షితం అన్న చైర్మన్
- పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రం తయారు చేయవచ్చని వెల్లడి
- పారదర్శకత కోసం ప్రతి 2-3 నెలలకు మీడియా సమావేశం ఏర్పాటు
- అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని వ్యాఖ్య



## బీజేపీపై అన్నామలై అసంతృప్తి

- త్వరలోనే కొత్త పార్టీ- రెండు రోజుల్లో క్లారిటీ!
- తమిళనాట రాజకీయాల్లో కొత్త ప్రచారం
- బీజేపీని వీడి కొత్త పార్టీని స్థాపించనున్న అన్నామలై?
- దీనిపై ఆయన రియాక్షన్ ఏంటంటే?

## జమ్ముకశ్మీర్‌లో తగ్గిన ఉగ్రవాదం!

- మే నెలలో 'నో కిల్లింగ్స్?'
- గత 30 ఏళ్లలో మొదటిసారి ప్రశాంతత!
- జమ్ముకశ్మీర్‌లో 4,011 నుంచి 12కు పడిపోయిన వార్షిక మరణాలు
- ఉగ్రవాదం తగ్గిందా?



### దేశంలో జల వనరుల నిర్వహణ కోసం

## ఇస్రోతో కేంద్రం అగ్రిమెంట్

- దేశంలో కొత్త జల పరిశోధన కార్యక్రమాలకు నాంది
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్న కేంద్ర జలశక్తి శాఖ
- అగ్రిమెంట్‌పై సంతకాలు చేసిన ఇరువర్గాలు

## మారుతున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రం...

- విశాఖ సహా ఈ 8 నగరాలపైనే అందరి దృష్టి!
- రియల్ ఎస్టేట్ పెట్టుబడులు మెట్రోల నుంచి టైర్-2 నగరాలకు మళ్లుతున్నాయి
- మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు ఈ నగరాల పురోగతికి కారణం
- తక్కువ ధరల్లో ఆస్తులు, అధిక రాబడికి ఆస్కారం ఉండటంతో పెరుగుతున్న ఆసక్తి
- విశాఖపట్నం సహా దేశంలోని 8 నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కేంద్రాలుగా మార్పు



### హైదరాబాద్‌లో పవన్‌కల్యాణ్ సభకు

## అనుమతి నిరాకరణ



- రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా నిర్ణయం
- కేవలం సమావేశం నిర్వహించుకుంటున్నామంటున్న పార్టీ నేత మహేందర్‌రెడ్డి
- అక్కడి కేసులతో ఇక్కడ సమస్యలకు కారణమా?

గచ్చిబౌలి

తెలంగాణ రాష్ట్ర రాజధాని ఐటీ హబ్ గచ్చిబౌలిలో జనసేన పార్టీ నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరుతో నిర్వహించే కార్యక్రమానికి భద్రతా కారణాల దృష్ట్యా సైబరాబాద్ పోలీసులు అనుమతి నిరాకరించారు. జూన్ 2వ తేదీన గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవగా, చివరి నిమిషంలో పోలీసుల నుంచి ఎదురైన ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో - మిగతా3లో



### దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో

## రాజ్యసభ ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల
- దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు
- బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు
- జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ

## మహిళలకు

# స్మార్ట్ కార్డులు

- మహాలక్ష్మి పథకంపై తెలంగాణ ప్రభుత్వం బిగ్ అప్డేట్..
- మహిళలందరికీ తప్పనున్న కష్టాలు..
- మహాలక్ష్మి పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- మహిళలకు స్మార్ట్ కార్డులకు అందించేందుకు రంగం సిద్ధమైంది
- ఇప్పటివరకు ఆధార్ కార్డు చూపిస్తే మహిళలకు ఫ్రీ టికెట్ జారీ
- కానీ ఇకపై స్మార్ట్ కార్డ్ చూపిస్తే కండక్టర్లు టికెట్లు జారీ చేయనున్నారు



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించి ఈ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారు. కానీ ఆధార్ కార్డుతో అవసరం లేకుండా ప్రత్యేక కార్డును తెలంగాణ ప్రభుత్వం జారీ చేసేందుకు సిద్ధమైంది. ఈ నెల నుంచే ఈ కార్డును మహిళలకు పంపిణీ చేయనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ పథకానికి అర్హులైన మహిళల వివరాలు సేకరించారు. వారికి ఉచితంగా ఈ కార్డులను అందించనున్నారు. దీంతో ఈ కార్డు చూపించి సులువుగా ఆర్టీసీ బస్సులో ఫ్రీ జర్నీ చేయవచ్చు. చిప్‌తో కూడిన స్మార్ట్ కార్డు ఇవ్వనున్నారు. ఏటీఎం కార్డు - మిగతా3లో

# మారుతున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రం

భారత రియల్ ఎస్టేట్ రంగంలో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు పెట్టుబడిదారులకు స్వర్గధామాలుగా ఉన్న ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల నుంచి దృష్టి నెమ్మదిగా టైర్-2 నగరాల వైపు మళ్లుతోంది. మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పెరుగుతున్న ఉపాధి అవకాశాలతో ఈ నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కొత్త చోదక శక్తులుగా మారుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ నగరాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా భవిష్యత్తులో మంచి మూలధన వృద్ధి, అద్దె రూపంలో అధిక రాబడి పొందేందుకు అపారమైన అవకాశాలున్నాయి.



**టైర్-2 నగరాల వైపే ఎందుకు?**

దేశవ్యాప్తంగా టైర్-2 నగరాల్లో కనిపిస్తున్న రియల్ ఎస్టేట్ బూమ్‌కు అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీస్ మిషన్, అమృత్ వంటి పథకాల కింద ఈ నగరాల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయి. కొత్త మెట్రో లైన్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, విమానాశ్రయాల నిర్మాణం వాటి రూపురేఖలను మార్చేస్తున్నాయి. పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడం, ప్రజల జీవనశైలిలో మార్పులు రావడం కూడా గిరాకీని పెంచుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా, మెట్రో నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆస్తుల ధరలు అందుబాటులో ఉండటం పెట్టుబడిదారులను ఎక్కువగా ఆకర్షిస్తోంది. నివాస గృహాలతో పాటు వాణిజ్య సముదాయాలకు కూడా డిమాండ్ ఊపందుకుంది.

**వృద్ధి పథంలో దూసుకెళుతున్న 8 నగరాలు**

1. ఇందోర్ (మధ్యప్రదేశ్): దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా ఖ్యాతి గాంచిన ఇండోర్, బలమైన ఆర్థిక వృద్ధి, అద్భుతమైన మౌలిక సదుపాయాలతో దూసుకుపోతోంది. సూపర్ కారిడార్, విజయ్ నగర్ వంటి ప్రాంతాలు హాట్‌స్పాట్‌లుగా ఉన్నాయి.
2. లక్నో (ఉత్తరప్రదేశ్): మెట్రో విస్తరణ, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణంతో లక్నో వేగంగా రూపాంతరం చెందుతోంది. గోమతి నగర్ ఎక్స్‌టెన్షన్, షహీద్ మార్గం వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జోరందుకున్నాయి.
3. జైపూర్ (రాజస్థాన్): ఢిల్లీ-ముంబై పారిశ్రామిక కారిడార్‌లో వ్యూహాత్మకంగా ఉండటం జైపూర్‌కు కలిసొస్తోంది. ఇక్కడ నివాస, అద్దె గృహాలకు డిమాండ్ బాగా పెరిగింది.
4. కోయంబత్తూరు (తమిళనాడు): దక్షిణ భారతదేశంలో తయారీ, ఐటీ రంగాలకు కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. అవినాశి రోడ్, శరవణంపట్టి కారిడార్లు కీలక ప్రాంతాలుగా ఉన్నాయి.
5. నాగ్‌పూర్ (మహారాష్ట్ర): ముంబై-నాగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వే ఈ నగరం దశను మార్చింది. లాజిస్టిక్స్, పారిశ్రామిక కేంద్రాల ఏర్పాటుతో నివాస, అద్దె మార్కెట్లలో బలమైన వృద్ధిని నమోదు చేస్తోంది.
6. భువనేశ్వర్ (ఒడిశా): తూర్పు భారతదేశంలో విద్య, ఐటీ, పరిపాలనా కేంద్రంగా ఎదుగుతోంది. స్మార్ట్ సిటీ కార్యక్రమాలు ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిస్తున్నాయి.
7. సూరత్ (గుజరాత్): వస్త్ర, వజ్రాల పరిశ్రమలకు ప్రసిద్ధి చెందిన సూరత్‌లో పట్టణీకరణ వేగంగా సాగుతోంది. అందుబాటు ధరలు, స్థిరమైన జనాభా పెరుగుదల ఇక్కడి వృద్ధికి కారణాలు.
8. విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్): పోర్ట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, విస్తరిస్తున్న ఐటీ రంగం, పెరుగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలు విశాఖను తూర్పు తీరంలో ఒక ఆకర్షణీయమైన నగరంగా నిలుపుతున్నాయి. మౌలిక సదుపాయాల మెరుగుదల ఇక్కడి రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది.

మొత్తంమీద, ఇప్పటికే సంతృప్త స్థాయికి చేరిన మెట్రో నగరాలతో పోలిస్తే ఈ టైర్-2 నగరాలు తక్కువ ప్రవేశ ధరలు, బలమైన వృద్ధి సామర్థ్యం, మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తున్నాయి. దీర్ఘకాలిక రాబడులను ఆశించే పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ నగరాల వైపే చూస్తున్నారు.

# బీజేపీపై అన్నామలై అసంతృప్తి




తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చ ప్రారంభమైంది. ఆ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె అన్నామలై కొత్త రాజకీయ పార్టీ స్థాపించనున్నారంటూ ప్రచారం మొదలైంది. ఈ ఊహాగానాల నడుమ అన్నామలై సోమవారం ఢిల్లీ బయల్దేరారు. ఈ క్రమంలో ఆయన చెన్నై ఎయిర్?పోర్టులో కనిపించారు. దీంతో కొత్త పార్టీ గురించి మీడియా ప్రశ్నించగా, రెండు రోజుల్లో దీనిపై సమాధానం ఇస్తానని అన్నామలై చెప్పారు. దీంతో తమిళనాట రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

**వాల్ పోస్టర్లతో మొదలైన ప్రచారం!**

తాజాగా కోయంబత్తూరు వీధుల్లో అన్నామలై ఫొటోలతో ఉన్న పోస్టర్లు వెలశాయి. దానిపై 'మైండ్స్ గేవ్ నో లిమిట్స్' అని రాసి ఉంది. దీంతో అన్నామలై కొత్త పార్టీ ప్రచారం షురూ అయ్యింది. దీంతోపాటు ఆయన మద్దతుదారుల కార్యకలాపాలు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. అన్నామలై అన్బు కూట్టం తరఫున ఆయన మద్దతుదారులు కొత్త సభ్యులను, ఆఫీస్ బేరర్లను చేర్చుకునే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. అటు జాతీయ మీడియా కూడా త్వరలోనే అన్నామలై ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించే అవకాశం ఉందని పేర్కొంది.

**కాంగ్రెస్ నేత ట్వీట్?తో బలం!**

ప్రస్తుతం కోయంబత్తూరులోనే తమిళనాడు బీజేపీ సెంట్రల్ కమిటీ సమావేశం జరుగుతుండగా అన్నామలై హాజరుకాలేదు. వరుసగా రెండు కీలక సమావేశాలకు గైర్హాజరుకావడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై రకరకాల చర్చలు నడుస్తున్నాయి. ఈ పరిణామాలపై అన్నామలై ఇంకా స్పందించలేదు. అయితే కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఒక ట్వీట్ ఈ ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. తమిళనాడులో త్వరలో మరో రాజకీయ పార్టీ రాబోతోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ పార్టీ పేరులో ఆసక్తికరమైన లాజిక్ ఉందని రాసుకొచ్చారు.

**ఆ ఆదేశాలపై అసంతృప్తి!**

ఈ విద్యాసంవత్సరం నుంచే 9వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర విద్యాశాఖ జారీ చేసిన ఆదేశాలపై అన్నామలై అసంతృప్తి వ్యక్తం చేశారు. జులై ఒకటి నుంచి సీబీఎస్ఈ పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులకు మూడు భాషలను తప్పనిసరి చేస్తూ జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నామలై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కోరారు. గతంలో నిర్ణయించినట్లుగానే 2029- 30 విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హఠాత్తుగా కొత్త భాషను నేర్చుకోవాల్సి రావడం తమిళనాడు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుందని ఎక్స్‌లో పోస్టు చేశారు. అటు అసెంబ్లీ ఎన్నికలకు ముందు మిత్రపక్షం అన్నాడీఎంకేతో అన్నామలైకి సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అన్నాదురై, జయలలితలపై ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే అందుకు కారణం. అన్నాడీఎంకే ఒత్తిడితోనే అన్నామలైను అధ్యక్ష పదవి నుంచి బీజేపీ తప్పించిందని గతంలో వార్తలు వచ్చాయి.

**కనిపించని బీజేపీ జెండా!**

కొంతకాలం తమిళనాడులో బీజేపీని బలోపేతం చేసే బాధ్యతను అన్నామలై భుజానికెత్తుకున్నారు. గతంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఆ పార్టీకి అన్నామలై అతిపెద్ద దిక్కుగా కనిపించారు. దీంతో ఆయన పేరు నేషనల్ వైడ్‌గా మార్మోగిపోయింది. అయితే ఇప్పుడు అదే పార్టీని వీడనున్నారని వస్తున్న వార్తలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దీనికి తోడు తాజాగా ఎయిర్‌పోర్టుకు అన్నామలై వచ్చిన కారులో బీజేపీకి సంబంధించిన జెండా లేకపోవడం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తుంది!

## దేశంలో జల వనరుల నిర్వహణ కోసం

# ఇస్రోతో కేంద్రం అగ్రిమెంట్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలో నీటి వనరుల నిర్వహణ కోసం శాటిలైట్ టెక్నాలజీ, అంతరిక్ష ఆధారిత అనువర్తనాల వినియోగాన్ని బలోపేతం చేసేందుకు ఈ అగ్రిమెంట్ చేసుకుంది. ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్వహించిన జల రంగంలో పరిశోధన, అభివృద్ధిపై జాతీయ వర్క్‌షాప్ సందర్భంగా ఈ అవగాహన ఒప్పందంపై సోమవారం సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం జలాశయాల పర్యవేక్షణ, నీటి విస్తరణ అంచనా, నదీ ప్రవాహ విశ్లేషణ, ఉపగ్రహ ఆధారిత నీటి నాణ్యత అంచనాతో సహా 24 కీలక పరిశోధనా రంగాలలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, ఇస్రో సంయుక్తంగా పనిచేస్తాయి.

**వికసిత్ భారత్ సాధించడానికి నీటి భద్రత చాలా కీలకం : సీఆర్ పాటిల్**

డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగిన వర్క్‌షాప్‌లో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ పాల్గొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి నీటి భద్రత చాలా కీలకమని అభిప్రాయపడ్డారు. నీటికి సంబంధించిన సవాళ్లను సాంకేతికత, ఆవిష్కరణలు, సంప్రదాయ జ్ఞానం, ప్రజా భాగస్వామ్యం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. గత దశాబ్దంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అనేక పరిశోధనా అధ్యయనాలకు మద్దతు ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇందులో 113 ప్రత్యక్ష ప్రాయోజిత ప్రాజెక్టులు కూడా ఉన్నాయని వెల్లడించారు. ఇవి జల రంగంలో ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సహాయపడ్డాయని తెలిపారు.


**పలు కార్యక్రమాలు ప్రారంభం**

ఈ వర్క్‌షాప్‌లో జల్ సంచయ్ జన భాగీదారీ (జీజేబీ) ప్రచార కార్యక్రమం మూడో దశను సీఆర్ పాటిల్ ప్రారంభించారు. 2026 జూన్-2027 మే మధ్య రెండు కోట్ల నీటి సంరక్షణ నిర్మాణాలను సృష్టించాలనే లక్ష్యాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. గత దశలో 1.5 కోట్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్త చొరవతో మిషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ హై ఇంపాక్ట్ ఏరియాస్ వాటర్ ప్రోగ్రామ్‌ను కూడా సీఆర్ పాటిల్ ప్రారంభించారు. అలాగే భారత్ వాటర్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ వేదిక కింద స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలు కోసం ఓపెన్ కాల్‌ను ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**ఇస్రో ఛైర్మన్ ఏమన్నారంటే?**

ఈ ఒప్పందం రెండు సంస్థల మధ్య సహకారాన్ని మరింత పెంపొందిస్తుందని, నీటి నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల వినియోగాన్ని బలోపేతం చేస్తుందని ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష శాఖ కార్యదర్శి వి. నారాయణన్ అభిప్రాయపడ్డారు. జలవనరులను పరిశీలించడానికి, ముందస్తుగా అంచనా వేయడానికి, నిర్వహించడానికి నేటి అంతరిక్ష సాంకేతికత అపూర్వమైన సామర్థ్యాన్ని అందిస్తోందని తెలిపారు. భూగర్భ జలాల అంచనా, జలవనరుల పర్యవేక్షణ, వరదల ముందస్తు అంచనా వంటి రంగాలలో పనులకు ఈ భాగస్వామ్యం మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే ఇస్రో, జలవనరుల రంగం మధ్య సహకారం 1982 నాటిదని గుర్తు చేసుకున్నారు. మరోవైపు, మిషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ హై ఇంపాక్ట్ ఏరియాస్- వాటర్ కార్యక్రమం విద్యాసంస్థలు, ప్రయోగశాలలు, స్టార్టప్‌లు, పారిశ్రామిక భాగస్వాములతో కూడిన బహుళ సంస్థాగత ప్రాజెక్టులకు మద్దతు ఇస్తుందని ఏఎన్ఆర్ఎఫ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శివకుమార్ కళ్యాణ రామన్ అన్నారు. ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్వహించిన జల రంగంలో పరిశోధన, అభివృద్ధిపై జాతీయ వర్క్‌షాప్ సోమవారం (జూన్ 1న) జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో సుస్థిర భూగర్భ జలాల నిర్వహణ, సాంకేతిక ఆవిష్కరణలు, వర్షపు నీటి సేకరణపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, పరిశోధకులు, ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, నిపుణులు పాల్గొని పలు విషయాలు చర్చించారు. దేశంలో నీటి ఆవిష్కరణల భవిష్యత్తుపై చర్చించడానికి నిపుణులు, పరిశోధకులకు ఈ వర్క్‌షాప్ ఒక వేదికగా మారింది.

## దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు..



దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 27 రాజ్యసభ స్థానాలు, మూడు రాష్ట్రాల్లోని శాసనమండలి స్థానాల భర్తీకి ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. న్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి జూన్ 11 వరకు గడువు ఉంటుంది. జూన్ 18న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, మిజోరాం రాష్ట్రాల్లో మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. వీటితో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఇక శాసనమండలి ఎన్నికల విషయానికొస్తే, బీహార్‌లో 9, కర్ణాటకలో 7 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. అలాగే బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామాతో ఖాళీ అయిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది.

## జమ్ముకశ్మీర్‌లో తగ్గిన ఉగ్రవాదం!

జమ్మూకశ్మీర్?లో మూడు దశాబ్దాల కంటే ముందు ప్రారంభమైన ఉగ్రవాదం నేటికీ రావణకాష్టంలా మండుతూనే ఉంది. భారత పౌరులు ఉగ్ర దాడులతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి క్రమంగా మారుతోంది. జమ్మూకశ్మీర్?లో ఉగ్రవాదం మొదలైనప్పటి నుంచి నేటి వరకు చూసుకుంటే, మొదటిసారిగా ఈ మే నెలలో ఉగ్రవాద సంబంధిత మరణాలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. అధికారిక గణాంకాల ప్రకారం, 2026 మొదటి 5 నెలల్లో కేవలం 12 ఉగ్రవాద సంబంధిత మరణాలు మాత్రమే నమోదు అయ్యాయి. ఈ మృతుల్లో 9 మంది ఉగ్రవాదులు కాగా, మన భద్రతా దళ సిబ్బందికి చెందిన ఒకరు, గుర్తింపు వివాదం ఉన్న ఒక స్థానికుడు, గుర్తు తెలియని వ్యక్తి ఉన్నారు. కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు ఉగ్రదాడుల్లో సాధారణ పౌరులు ఎవరూ మరణించలేదు. జమ్మూకశ్మీర్? పోలీస్ డేటా ప్రకారం, 2000 మే నెలలో అక్కడ 288 ఉగ్రవాద సంబంధిత మరణాలు నమోదు అయ్యాయి. 2001 మే నాటికి ఈ సంఖ్య 300కు చేరింది. వాస్తవానికి ఆ సమయంలో కశ్మీర్? లోయ అంతటా, జమ్మూలోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్రవాదులు, పౌరులు, భద్రతా సిబ్బంది పెద్ద సంఖ్యలో మరణించారు. దాదాపు ప్రతిరోజూ అక్కడ ఈ ఉగ్రవాద సంబంధిత మరణాలు సంభవించాయి. అయితే కాలక్రమేణా అక్కడ ఉగ్ర హింస క్రమంగా తగ్గుతూ వస్తున్నప్పటికీ, మే నెల మాత్రం అత్యంత హింసాత్మక మాసంగా ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఈ విధంగా జమ్మూకశ్మీర్?లో ఉగ్రవాద సంబంధిత మరణాలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. అయితే ఆ తర్వాతి కాలంలో ఉగ్రవాదుల వ్యూహాలు మారాయి. స్థానికుల్లో కొందరు కొత్తగా ఉగ్రవాద గ్రూపుల్లో చేరడం వల్ల టెర్రర్ డెత్స్?లో హెచ్చుతగ్గులు కనిపించాయి. అవి ఎలా ఉన్నాయంటే?

మళ్లీ పెరిగిన ఉగ్రవాదం

2016 నాటి అశాంతి తర్వాత జమ్మూకశ్మీర్?లో హింస మళ్లీ పెరిగింది. ఆ ఏడాది మే నెలలో టెర్రర్ డెత్స్? 27 వరకు నమోదుకాగా, 2017, 2018, 2019 మే నెలల్లో వరుసగా 37 చొప్పున ఉగ్రవాద సంబంధిత మరణాలు సంభవించాయి. కానీ ఆ తర్వాత కాలంలో ఉగ్రవాదం క్రమంగా తగ్గింది.

జీరోకు పడిపోయిన మరణాలు

అయితే ఈ ఏడాది (2026) మే నెలలో ఈ ఉగ్రవాద సంబంధిత మరణాలు సున్నాకు పడిపోయాయి. నిరంతర ఉగ్రవాద నిరోధక చర్యలు, నిఘా వర్గాల మధ్య మంచి సమన్వయం, స్థానిక యువత ఉగ్రవాద గ్రూపుల్లో చేరడం బాగా తగ్గిపోవడమే ఇందుకు కారణమని భద్రతాధికారులు చెబుతున్నారు. పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక సీనియర్ పోలీస్ అధికారి కీలక విషయాలు వెల్లడించారు. "జమ్మూకశ్మీర్?లో ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇచ్చే వ్యవస్థలు బాగా బలహీనపడ్డాయి. అలాగే కొత్తగా ఉగ్రవాదంలోకి చేరేవారి సంఖ్య చరిత్రలోనే అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. భద్రతా సంస్థలు సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నాయి" అని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడేందుకు అధికారిక అనుమతి లేని ఒక సీనియర్ ఆర్మీ అధికారి మాట్లాడుతూ, రెండు దశాబ్దాల క్రితం నాటి పరిస్థితులతో పోలిస్తే, నేడు జమ్మూకశ్మీర్?లో భద్రతా వాతావరణం పూర్తిగా మారిపోయిందని చెప్పారు. "ఉగ్రవాదానికి ఊతమిచ్చే వ్యవస్థ మొత్తం ఇప్పుడు బాగా కుచించుకుపోయింది. సరిహద్దుల గుండా చొరబాట్లు ఇప్పుడు మరింత కష్టతరంగా మారాయి. ఉగ్రవాద శక్తులు క్షేత్రస్థాయిలో మళ్లీ పుంజుకోకుండా భద్రతాదళాలు సమర్థవంతంగా నిరోధించగలుగుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

**జమ్మూకశ్మీర్?లో వార్షిక మరణాలు**

జమ్మూకశ్మీర్? వార్షిక మరణాల గణాంకాలు పరిశీలిస్తే, ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. 2000లో 2799 ఉగ్రవాద సంబంధిత మరణాలు నమోదయ్యాయి. 2021లో అత్యధికంగా 4,011 మరణాలు సంభవించాయి. అందులో 1000 మందికి పైగా పౌరులు, 628 భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, 2,345 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. వాస్తవానికి ఉగ్రవాదం మొదలైన ప్రారంభ సంవత్సరాల్లో వార్షిక మరణాల సంఖ్య 3000కు పైగానే ఉండేది. కానీ ఆ తర్వాత క్రమంగా తగ్గుతూ వచ్చింది.

## నీట్- యూజీ రీ ఎగ్జామ్‌పై సుప్రీం కీలక ఉత్తర్వులు- ాపీ= మోడ్?లోనే పరీక్ష

2026 నీట్- యూజీ పరీక్ష నిర్వహణ విషయంలో సుప్రీంకోర్టు సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షను 'కంప్యూటర్ ఆధారిత పరీక్ష' (సీబీటీ) విధానంలో నిర్వహించాలని ఆర్?జేడీ ఎంపీ సుధాకర్‌సింగ్ దాఖలు చేసిన పిటిషన్?ను స్వీకరించడానికి నిరాకరించింది. ప్రస్తుతం ఉన్న పెన్? అండ్ పేపర్? విధానంలోనే నీట్ పునఃపరీక్ష నిర్వహించాలని జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌ల ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అకస్మాత్తుగా పరీక్షా విధానాన్ని మార్చడం ఆచరణాత్మకంగా కష్టమని ధర్మాసనం అభిప్రాయపడింది. సమయాభావం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ)పై ఉన్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. తర్వాత ఎంపీ సుధాకర్ సింగ్? సహా, ఇతరులు దాఖలు చేసిన పలు పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు జూలై 27కు వాయిదా వేసింది.

**జూన్? 21న రీటెస్ట్**

మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3న నీట్?-యూజీ పరీక్ష నిర్వహించారు. అయితే ఆ తర్వాత ఆ పేపర్ లీక్ అయినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనితో మే 12న ఎన్?టీఏ నీట్? పరీక్షను రద్దు చేసింది. విద్యార్థులు, ప్రతిపక్షాల ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వం ఈ పేపర్ లీక్ కేసును సీబీఐకు అప్పగించింది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు విద్యార్థుల భవిష్యత్?ను దృష్టిలో ఉంచుకొని ఈ పరీక్షను తిరిగి (రీటెస్ట్?) జూన్? 21న నిర్వహించేందుకు ఎన్?టీఏ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ఎలాంటి లీకేజీలకు తావు లేకుండా పరీక్షను సీబీటీ విధానంలో జరపాలని కోరుతూ ఆర్?జేడీ ఎంపీ సుధాకర్? సింగ్?తో పాటు మరికొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

# పారదర్శకతే లక్ష్యం..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలను ఇకపై కంప్యూటర్ ఆధారిత విధానంలోనే (సీబీటీ) నిర్వహిస్తామని ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా నియామక ప్రక్రియలో మరింత భద్రత, పారదర్శకత సాధ్యమవుతుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో నియామక పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ ఆధారిత విధానమే అత్యుత్తమ మార్గం. సంప్రదాయ ఓఎంఆర్ విధానంతో పోలిస్తే ఇది ఎంతో సురక్షితమైనది. పరీక్షకు గంట ముందు కూడా ప్రశ్నపత్రాన్ని సిద్ధం చేసే వెసులుబాటు ఉంటుంది" అని వివరించారు. కమిషన్‌లో అనేక సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, అభ్యర్థుల్లో విశ్వాసం నింపేందుకు సాంకేతికతను వాడుకుంటున్నామని తెలిపారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదని, అందుకే పోటీ పరీక్షల్లో కొందరికి నిరాశ తప్పదని ఆయన అన్నారు. కమిషన్‌పై వచ్చే నిరాధార విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకతను పెంచే ఉద్దేశంతో ఇకపై ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.

**మంగళవారం 3 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల**

నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రకటన చేసింది. నోటిఫికేషన్‌ల విడుదలతో పాటు పరీక్ష విధానంలో తీసుకురానున్న మార్పులపై టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం కీలక వివరాలను వెల్లడించారు. మంగళవారం ఒకేసారి 3 కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేస్తామని చెప్పారు. కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

**మూడు ఉద్యోగ నోటిఫికేషన్‌లు**

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఊపందుకోనుంది. టీజీపీఎస్సీ ద్వారా అనేక ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. నెలలో 2 నుంచి 3 నోటిఫికేషన్?లు విడుదల చేస్తామన్నారు. మంగళవారం ఒకేసారి 3 కొత్త ఉద్యోగ ప్రకటనలిస్తామన్నారు. ఇప్పటికే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 3800 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. టీజీపీఎస్సీలో ప్రస్తుతం 28 రకాల పోస్టులకు ఒక్కో ఖాళీ ఉందని, మరో 25 రకాల పోస్టుల్లో 5 కంటే తక్కువ ఖాళీలున్నాయని వివరించారు. ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదలచేసే యోచనలో ఉన్నట్లు బుర్రా వెంకటేశం తెలిపారు.

**కంప్యూటర్ ఆధారిత విధానంలో**

పరీక్షల నిర్వహణలో లీకేజీలకు తావులేకుండా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు టీజీపీఎస్సీ ఛైర్మన్? వివరించారు. భవిష్యత్?తో పరీక్షలను ాపీ= విధానంలో కాకుండా, కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఆ విధానంలో పరీక్ష ముగిసిన వెంటనే అభ్యర్థులకి మార్కులు తెలిసే అవకాశం ఉంటుందన్నారు.

**ప్రతిభా భారతి కార్యక్రమం**

యూపీఎస్సీకి చెందిన ప్రతిభాసేతు తరహాలో రాష్ట్రంలో ప్రతిభా భారతి కార్యక్రమం నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొలువులివ్వడం సాధ్యం కాదని బుర్రా వెంకటేశం తెలిపారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదన్నారు

"రేపు మూడు నోటిఫికేషన్లు వస్తాయి. మరో వారంలోనే మరికొన్ని ఉద్యోగ భర్తీకి ప్రకటనలొస్తాయి. ఈనెలలోనే సుమారుగా 5 నుంచి 6 నోటిఫికేషన్?లు ఇస్తాం. తక్కువ పోస్టులున్న వాటిని ఎలా భర్తీ చేయాలో ఆలోచన చేస్తున్నాం. ప్రతి రెండు మూడు నెలలకు ఫలితాలను ప్రకటిస్తాం. మూడు నుంచి గరిష్టంగా 6 నెలల కాలంలో ఉద్యోగాల్లో చేరాలా చర్యలు తీసుకుంటాం. టీజీపీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదు. టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేయడం మంచిదికాదు" – బుర్రా వెంకటేశం, టీజీపీఎస్సీ ఛైర్మన్?

# రాయదుర్గం భూములకు ఏమాత్రం తగ్గని క్రేజ్
# తాజావేలంలో ఎకరా భూమి రూ.204 కోట్లు

రాయదుర్గం భూముల డిమాండ్ ఏమాత్రం తగ్గడం లేదు. ఇవాళ టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో ఎకరం ధర రూ.204 కోట్లు పలికింది. రాయదుర్గంలో ప్లాట్ నంబర్ –4కు చెందిన 5 ఎకరాల 9 గుంటల భూమికి టీజీఐఐసీ వేలం నిర్వహించింది. ఈ భూములను వంశీరామ్? బిల్డర్స్? సంస్థ సొంతం చేసుకుంది. ఎకరం రూ.204 కోట్లు పలకడంతో టీజీఐఐసీకి ఇవాళ్టి వేలంలో వేయి కోట్లకు పైగా ఆదాయం లభించింది.

**కోటి చొప్పున పెంచుకుంటూ**

ఈరోజు ఉదయం 11గంటలకు ప్రారంభమైన ఈ ఆక్షన్?లో పలు సంస్థలు పాల్గొన్నాయి. ప్రారంభ ధర 139 కోట్ల రూపాయల నుంచి ప్రారంభమైన వేలం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఐటీ కారిడార్?లో ప్రధాన ప్రాంతంలో ఈ భూమి ఉండటంతో స్థిరాస్తి సంస్థలు పోటీ పడ్డాయి. ఒక్కో సంస్థ కోటి పెంచుకుంటూ బిడ్డింగ్ దాఖలు చేశాయి. ఇలా ఏకంగా ఎకరా 200 కోట్ల రూపాయలు దాటింది. 204 కోట్ల రూపాయలకు ఫైనల్ బిడ్డింగ్ దాఖలు చేసిన వంశీరాం బిల్డర్స్ కు టీజీఐఐసీ భూమిని అప్పజెప్పనుంది. అక్టోబర్?లో నిర్వహించిన భూమి వేలంలోనూ వంశీరాం బిల్డర్స్ 160కోట్ల రూపాయలు చెల్లించి ఎకరా భూమిని దక్కించుకుంది.

**వేలంతో రూ.2529కోట్ల ఆదాయం**

టీజీఐఐసీ నిర్ధారించిన ప్రారంభ ధరతో పోలిస్తే 46 శాతానికి పైగా ధర పెరిగింది. ఈ భూమి వేలం వల్ల టీజీఐఐసీ 1038 కోట్ల రూపాయల ఆదాయం రానుంది. రెండు రోజుల క్రితం టీజీఐఐసీ నిర్వహించిన భూమి వేలంలోనూ ఎకరా 237 కోట్ల రూపాయలు పలికింది. సత్వ నాలెడ్జి సిటీ పక్కనే రెండు రహదారులను కలిపే విధంగా ఉన్న భూమికి ఎకరా 237 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ భూమి వల్ల 1490 కోట్ల రూపాయలు టీజీఐఐసీకి వచ్చింది. రెండు విడతల్లో 11.38 ఎకరాలకు నిర్వహించిన భూవేలం వల్ల టీజీఐఐసీకి మొత్తం 2529 కోట్ల రూపాయలు వచ్చింది. గత అక్టోబర్ నిర్వహించిన భూమి వేలంలో ఎకరా ధర 177కోట్ల



రూపాయలు పలికింది. ఆ ధరతో పోలిస్తే అధిక ధర నమోదు కావడం వల్ల టీజీఐఐసీ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ గ్లోబల్ హబ్?గా మారుతుండటం, రియల్ ఎస్టేట్?కు అవకాశాలు పెరగడం, రాయదుర్గం, నార్సింగి ప్రాంతాల్లో భూములకు రెక్కలు వచ్చాయి.

**అభివృద్ధి ప్రాజెక్టులతో భూములకు డిమాండ్**

ప్రస్తుతం రాయదుర్గం ప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నగరం శివారు ప్రాంతాలు, చుట్టుపక్కల హెచ్ఎండీఏ అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. శామీర్‌పేట్ అవుటర్ రింగ్‌ను కలుపుతూ ప్యారడైజ్ నుంచి ఎలివేటెడ్ కారిడార్ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇంకోవైపు అవుటర్ రింగ్ రోడ్డు రావిర్యాల నుంచి ఆమన్‌గల్లు వరకు నాలుగు లైన్లలో గ్రీన్‌ఫీల్డ్ హైవేను నిర్మిస్తున్నారు. ఇది హైదరాబాద్? నగరాన్ని భారత్ ఫ్యూచర్ సిటీతో అనుసంధానం చేసేలా నిర్మాణం చేయనున్నారు.

**భవిష్యత్తులో మంచి ధరలు పలికే అవకాశం**

ఈ విధంగా అన్ని వైపులా అటు అవుటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో రానున్న ట్రిపుల్ఆర్ పైకి నగరం నుంచి చేరుకునేలా రవాణా సౌకర్యాలు సిద్ధం అవుతున్నాయి. ఈ మధ్యలో ఉన్న భూములకు భవిష్యత్తులో మంచి ధరలు పలికే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ఐటీ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య, నివాస సముదాయాలకు విపరీతమైన డిమాండ్ ఉంటోంది. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకపోవడంతో దేశంలోని అనేకమంది పోటీ పడి మరీ ఈ భూములను కొనుగోలు చేస్తున్నారు.

# యువతి నగ్న ఫోటోలు పంపి
# డబ్బులు డిమాండ్ చేసిన యువకుడు అరెస్ట్

ఓ యువతి, యువకుడు ఓ కాలేజీలో కలిసి చదువుకున్నారు. ఆ సమయంలో వారి మధ్య సాన్నిహిత్యం కుదిరింది. అది కాస్త ప్రేమకు దారితీసింది. ఆ సమయంలో వారి మధ్య నగదు లావాదేవీలు నడిచాయి. అదే వారి మధ్య చిచ్చు పెట్టింది. చివరికి విడిపోయేందుకు దారితీసింది. అయితే తాజాగా ఆ యువకుడు చేసిన పనికి యువతి కుటుంబం షాక్?కు గురికాగా సదరు యువకుడు జైలుకు పోవాల్సి వచ్చింది.

**యువతి నగ్నఫోటోలను సేకరించిన యువకుడు :**

బాలాజీనగర్?కు చెందిన యువతి, మెదక్? జిల్లా తుప్రాన్?కు చెందిన యువకుడు గతంలో ఓ కాలేజీలో బీఫార్మసీ చదువుకున్నారు. ఆ సమయంలో వారి పరిచయం కాస్త, ప్రేమగా మారింది. ఆ సాన్నిహిత్యంతో యువతి నగ్న ఫోటోలను ఈ యువకుడు సేకరించాడు. అదే సమయంలోనే వారిద్దరి మధ్య నగదు లావాదేవీలు జరిగాయి. అనంతరం నగదు విషయంలోనే గొడవలు జరిగి, వారిద్దరూ విడిపోయారు.

**లైంగిక వేధింపులు**

ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న యువకుడు ఆ యువతిని లైంగిక వేధింపులు గురిచేశాడు. రెండు రోజుల క్రితం యువతి నగ్న ఫోటోలను ఆమె సోదరుడికి పంపి రూ.50 వేల నగదు డిమాండ్? చేశాడు. దీంతో షాకింగ్? గురైన యువతి కుటుంబం జవహర్?నగర్? పోలీసులను ఆశ్రయించింది. అక్కడ జీరో ఎఫ్?ఐఆర్? నమోదు చేసిన పోలీసులు మేడ్చల్? పోలీస్? స్టేషన్?కు ఆ కేసును బదిలీ చేశారు.




యువతి కుటుంబం ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేట్?బషీరాబాద్? ఏసీపీ శంకర్?రెడ్డి తెలిపారు. యువకుడిని నిన్న సాయంత్రం అరెస్ట్? చేసినట్లు చెప్పారు. ఇవాళ ఉదయం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. యువతి, యువకులు ఇద్దరూ మేజర్లేనని ఏసీపీ తెలిపారు.

## ధాన్యం కొనకపోతే కేంద్రంపై యుద్ధమే

-మొదటిపేజీ తరువాయి

ఆగకుండా చూసుకుంటున్నట్లు చెప్పిన రేవంత్?రెడ్డి.. తల తాకట్టు పెట్టైనా నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరో రెండున్నర లక్షల ఇళ్లను నూతనంగా మంజూరు చేస్తున్నట్లు వేదికపై నుంచే ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ప్రకటన చేశారు. గూడెం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు.

"ఆదివాసీ గూడెలు, తండాల్లో గుడెసెలు కనిపించకూడదు. ఏడాది లోగా ఐటీడీఏ సహకారంతో ఆదివాసీలు, గిరిజనులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూలు చేస్తాం. వారంతా గౌరవంగా బతికేలా చేస్తాం. వారికి ఇళ్లు మంజూరు చేయడమే కాదు, ఇంటి నిర్మాణం కోసం కూడా సహకరిస్తాం. ఆదిలాబాద్‌లో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం"

**కిషన్ రెడ్డికి సీఎం విజ్ఞప్తి**

కాళేశ్వరంలో పెట్టిన రూ.లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయని సీఎం విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తుమ్మడిహట్టి నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తుమ్మడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాసినా.. ఇప్పటి వరకు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు సమస్య వస్తే మహారాష్ట్రకు నష్టం వస్తుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జోక్యం అవసరం అన్నారు. కిషన్ రెడ్డి దూతగా వ్యవహరించి మహారాష్ట్ర సీఎంతో మాట్లాడి తుమ్మడిహట్టి కోసం కావాల్సిన 2వేల ఎకరాలు ఇప్పించాల్సిగా సీఎం విజ్ఞప్తి చేశారు.

**ఆ బాధ్యత కేంద్రానిదే**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సేకరించే బాధ్యత తమదని, వాటిని కొనే బాధ్యత కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 62 లక్షల క్వింటాల వడ్లు కొనుగోలు చేశామని, మొత్తం 75 లక్షల క్వింటాల వడ్లు కొంటామన్నారు. ఒకవేళ కేంద్రం ముందుకురాకుంటే ఆందోళన తప్పదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

"ధాన్యాన్ని సేకరించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. వాటిని కొనే బాధ్యత కేంద్రానిది. జూన్ 15 నాటికి 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. ఆ తరువాత వాటిని కొనే బాధ్యత కేంద్రానిదే. రాష్ట్రం సేకరించే 75లక్షల క్వింటాళ్ల వడ్లు, 20 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న, జొన్నలు అన్నీ కేంద్రం కొనుగోలు చేయాల్సిందే. జూన్ 15 వరకు ఇది జరగకుంటే మా కార్యాచరణ ప్రకటిస్తాం" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## మహిళలకు స్మార్ట్ కార్డులు



-మొదటిపేజీ తరువాయి

తరహాలో ఇది ఉంటుంది. మహిళల ఆధార్ కార్డు వివరాలు, ఫొటో సేకరించి చిప్‌తో అనుసంధానం చేస్తారు. అనంతరం స్మార్ట్ కార్డులు జారీ చేయనున్నారు. బస్ పాసుల తరహాలో వీటిని చూపించి మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. ముందుగా ఒక డిపో పరిధిలో పైలట్ ప్రాజెక్టు తరహాలో స్మార్ట్ కార్డులు మహిళలకు జారీ చేయనున్నారు. అనంతరం వాటిల్లో వచ్చే సాంకేతిక సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నారు. జూన్‌లో వీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. స్మార్ట్ కార్డులతో జారీపై అవసరమైన నిధులను ఇప్పటికే ప్రభుత్వం ఆర్టీసీకి అందించింది. దీంతో స్మార్ట్ కార్డుల తయారీకి ఆర్టీసీ సిద్ధమవుతోంది. కాగా మహాలక్ష్మి పథకం డిసెంబర్ 9,2023లో ప్రారంభించారు. ఈ పథకం వచ్చాక బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతీ బస్సులో 65 శాతం మంది మహిళలే ఉంటున్నారు. ఇక బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో కూడా పెరిగిపోయింది. గతంలో 70 శాతం మాత్రమే ఉండగా.. ఇది వచ్చాక 120 శాతానికి పెరిగింది.

## హైదరాబాద్‌లో పవన్‌కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ

-మొదటిపేజీ తరువాయి

చర్చనీయాంశంగా మారింది.

**అనుమతి ఇవ్వలేం**



జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఈ సభ నిర్వహణకు అనుమతి కోరుతూ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 2న మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుమారు 2,000 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఈ అంతర్గత సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే, ఈ విజ్ఞప్తిని పరిశీలించిన శేరిలింగంపల్లి జోన్ డీసీపీ శ్రీనివాస్ సభకు అనుమతి ఇవ్వడం కుదరదంటూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

**అక్కడి కేసులతో ఇక్కడ సమస్యలు**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ వ్యాఖ్యలపై నమోదైన కేసులు, వాటి కారణంగా తెలంగాణలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు, అలాగే కొందరు ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకులు చేసిన వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని దర్యాప్తులో తేలిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, వ్యతిరేక ఆందోళనలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా ఈ సమావేశం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సమయంలో జరగనుండటంతో, భారీ స్థాయిలో నిరసనలు, ప్రదర్శనలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉందని డిసిపి పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో సమావేశం నిర్వహిస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని వెల్లడించారు.

**పార్కింగ్ కూడా సరిగా లేదు**

మరోవైపు, సమావేశానికి వచ్చే సుమారు 2 వేల మంది కోసం సరిపడా పార్కింగ్ సదుపాయం లేదని వేదిక యాజమాన్యం ధృవీకరించిందన్నారు. నిర్వాహకులు పార్కింగ్ కోసం ఉపయోగించాలనుకున్న ఎఫ్‌సీఐ సొసైటీ లేఅవుట్ భూమి ప్రస్తుతం వివాదాస్పదంగా ఉండి, దానికి సంబంధించి పలు క్రిమినల్ కేసులు కోర్టులో విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతలు దృష్ట్యా జనసేన ప్రతిపాదిత సమావేశానికి అనుమతి నిరాకరిస్తున్నట్లు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**సమావేశానికి కూడా అనుమతి ఇవ్వరా**

అయితే ఇది సభ కాదని, కేవలం సమావేశం నిర్వహించుకుంటున్నామని ఆ పార్టీ వైస్? ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి తెలిపారు. సమావేశమే అయినందున పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుందని, అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, అందుకే అనుమతి కోసం కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.

## సంపాదకీయం

# జెన్ జీ గేమ్ ఛేంజర్ అవుతుందా

సమకాలీన రాజకీయాల మీద.. వర్తమాన అంశాల మీద విశ్లేషణలు ఒక యాంగిల్ లో బాగుంటుంది. మరొక యాంగిల్ లో విమర్శలకు కారణమవుతూ ఉంటుంది.దక్షిణాసియా వ్యాప్తంగా జనరేషన్ జెడ్ ఎదుగుదల రాజకీయాలను పూర్తిగా మారుస్తోంది. సుమారుగా 1990 దశకం చివరి నుండి 2010ల మధ్య జన్మించిన జెన్ జీ, పూర్తిగా స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా యుగంలో పెరిగిన మొదటి తరం. గత తరాలలాగ కాకుండా, వీరు రాజకీయ పార్టీల పట్ల తక్కువ నమ్మకం కలిగి ఉంటారు. కేవలం సమస్యలను బట్టి వీరి ఆలోచనా దృక్పథం ఉంటుంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఎక్కువగా కనెక్ట్ అయి ఉంటారు. ఇప్పటికే బంగ్లాదేశ్, నేపాల్ వంటి పొరుగు దేశాలలో ప్రభుత్వాలను జెన్ జీ కుదిపేసింది. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కులైన జనాభాను కలిగిన దేశాలలో భారత్ ఒకటి. ఇక్కడ కూడా జెన్ జీ ఒక ప్రధాన రాజకీయ శక్తిగా మారగలదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తమిళనాడులో నటుడు జోసెఫ్ విజయ్ సాధించిన విజయం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. అతని విజయం చాలా మంది సాంప్రదాయ రాజకీయ నాయకులను ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే ఇది పాత ఎన్నికల సూత్రాలను సవాలు చేసింది. విజయ్ సాంప్రదాయ ప్రచారాల కంటే డిజిటల్ ప్రచారం, యువతను ఆకర్షించడంపై ఫోకస్ చేశారు. దశాబ్దాలుగా ఉన్న పార్టీల నుంచి విమర్శలు, వ్యక్తిగత ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగినప్పటికీ, పెద్ద సంఖ్యలో యువ ఓటర్లు అతనికి మద్దతు తెలిపారని ఎన్నికల అనంతర విశ్లేషణలు తెలుపుతున్నాయి. భారత్‌లో పెరుగుతున్న జెన్ జీ రాజకీయ ప్రభావానికి ఇది నిదర్శనమని చాలా మంది పరిశీలకులు భావించారు.దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు మారాలని.. కచ్చితంగా విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. ఒక యాంగిల్ లో ఇది కరెక్ట్. బంగ్లాదేశ్లో.. నేపాల్ ప్రాంతంలో ఉద్యమాలు వచ్చిన విషయం కూడా కరెక్టే. కానీ బంగ్లాదేశ్లో ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రజల కోసం పనిచేస్తుంది.. నేపాల్ లో అక్కడి ప్రధాని ఏ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.. పార్లమెంట్ సమావేశం జరుగుతుంటే మధ్యలో నుంచి వెళ్లిపోయారు.. ఇటువంటి జన్ జెడ్ నాయకత్వం ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతోంది..యువతలో ఆవేశం ఉంటుంది కరెక్టే.. కానీ ఆవేశం ఆలోచనను తొక్కిపడేస్తుంది కదా.. తాత్కాలిక ఆగ్రహాలు వేరు.. శాశ్వత ఆలోచనలు వేరు. నరేంద్ర మోడీ యువతతో కనెక్ట్ అవుతున్నారు. అలాగని యువత మాత్రమే నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకోవడం లేదు. ఈ దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉంది కాబట్టి.. యువత ఆకాంక్షలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం యువతరం ఆవేశంలోనే రాజకీయ పార్టీలు పాలిటిక్స్ చేస్తే.. మిగతా వర్గాల ప్రజలు ఏమైపోవాలి.. వారు ఎక్కడికి వెళ్లాలి..ఏ ప్రభుత్వానికి అయినా సరే ప్రజలను పూర్తిగా సంతృప్తి పరిచే అవకాశం ఉండదు. ఎందుకంటే ప్రజల్లో భిన్న వర్గాలు ఉంటారు . వారి ఆకాంక్షలు వేరే విధంగా ఉంది. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు మాత్రమే చేస్తాయి. ఎందుకంటే అధికారంలో ఉన్న నాయకుల దగ్గర మంత్రదండాలు ఉండవు. ఇక ఈ తరం యువత విషయానికి వస్తే.. వారు సోషల్ మీడియా ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. ప్రతిదీ కూడా క్షణాల్లోనే జరిగిపోవాలని అనుకుంటున్నారు. కానీ ఇక్కడ సీనియర్ జర్నలిస్టులు తెలుసుకోవాల్సిన విషయం ఒకటి ఉంది.ఆ యువత కూడా ఒక్క రోజులోనే యుక్త వయసుకు రాలేదు. అనేక పరిణామాలు.. అనేక దశలను దాటుకుని ఇక్కడ దాకా వచ్చారు. ప్రభుత్వంలో కావచ్చు.. పరిపాలన విధానంలో కావచ్చు లోపాలు ఉంటే ఉండవచ్చు. లోపాలు లేవని చెప్తే అది బూతు అవుతుంది. రాజకీయాలు కూడా పూర్తి వ్యాపారమయం గా మారిపోయాయి.. అందువల్లే ఎవరూ ప్రజలకు సేవ చేయాలని అనుకోవడం లేదు. ప్రజలు మాత్రం డబ్బులు స్వీకరించకుండానే ఓట్లు వేస్తున్నారా.. తమిళనాడు ఎన్నికల్లో కూడా డబ్బులు తీసుకొని ఓట్లు వేశారు. విజయ్ పార్టీ ఎన్నికల్లో డబ్బులు పంచక పోయి ఉండవచ్చు. కానీ అధికారాన్ని దక్కించుకునే క్రమంలో పుష్ప స్టైల్ లో సోఫాలు పంపిణీ చేసిన విషయాన్ని మర్చిపోకూడదు కాక్రోచ్ పార్టీలు మఘ లో పుడతాయి.. పుబలో ముగిసిపోతాయి. ఈ దేశంలో అన్న హజారే కాంగ్రెస్ గవర్నమెంటు అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు. నాడు యువత కూడా ఆయనకు అండగా నిలిచింది. ఆ తర్వాత ఆ ఉద్యమం ఏమైపోయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముందుగానే చెప్పినట్టు ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు.. ఆలోచనతో తీసుకునే విధానాలు వేరుగా ఉంటాయి. కేవలం యువత ఆవేశాన్ని పరిగణనలోకి తీసుకొని రాజకీయాలు చేయడం అంటే.. కుక్కతోక పట్టుకొని గోదావరిని ఈదినట్టే ఉంటుంది.ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ వ్యవస్థలలో భారతదేశం ఒకటి. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా మిలియన్ల మంది ఉచిత రేషన్ ప్రయోజనాలు, వైద్యంలో రాయితీ, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్‌లు, ఆర్థిక సహాయాన్ని పొందుతున్నారు. ఇటువంటి విస్తృతమైన సంక్షేమ నిర్మాణాలు పూర్తి రాజకీయ పతనానికి దారితీసే అవకాశాలను తగ్గిస్తాయి. రాజకీయ అధికారం కూడా విస్తృతంగా ఉంటుంది. పార్లమెంటు నుండి గ్రామ పంచాయతీల వరకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరుగుతాయి. మిలియన్ల మంది ఎన్నికైన ప్రతినిధులు పాలనలో పాల్గొంటారు. ఈ లోతైన ప్రజాస్వామ్య నిర్మాణం ప్రజలు తమ అసంతృప్తిని పూర్తిగా తిరస్కరించకుండా వ్యక్తం చేయడానికి వారికి అవకాశాలు కల్పిస్తుంది. మరో ప్రధాన వ్యత్యాసం భారత సంస్థల స్థిరత్వం. పలు పొరుగు దేశాలలాగ కాకుండా, భారత సైన్యం పూర్తిగా కేంద్రం నియంత్రణలో ఉంది. న్యాయవ్యవస్థలో జాప్యంపై తరచుగా విమర్శలు వస్తున్నప్పటికీ, చాలా మంది పౌరులు ఇప్పటికీ రాజ్యాంగ సంస్థలు, ఎన్నికలపై నమ్మకాన్ని కలిగి ఉన్నారు.భారతదేశంలో వైవిధ్యం కూడా ఒక కారకంగా పనిచేస్తుంది. దేశవ్యాప్త యువజన ఉద్యమం అంత సులభంగా రాజకీయాలను శాసించలేదు. భారత్ చాలా పెద్ద దేశం. సాంస్కృతికంగా వైవిధ్యమైనది. ప్రాంతీయ భాషలు, గుర్తింపు, స్థానిక రాజకీయ సమస్యలు రాష్ట్రాల వారీగా చాలా భిన్నంగా ఉంటాయి. ఒక రాష్ట్రంలో విజయవంతమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించే అవకాశాలు తక్కువే.యువత నిరాశకు గురికావడానికి పలు కారణాలు ఉన్నాయి. వంశపారంపర్య రాజకీయం ఇప్పటికీ ప్రజలలో ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. రాజకీయ అధికారం కొన్ని కుటుంబాలు, స్థిరపడిన గ్రూపుల పరిధిలోనే కేంద్రీకృతమై ఉందని జెన్ జీ భావిస్తున్నారు. మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని ఆశించే విద్యావంతులైన యువతను అవినీతి కూడా నిరాశపరుస్తూనే ఉంది. పేలవమైన పాలన అధికార పార్టీలకు పదేపదే పరాజయాలను రుచి చూపించింది. అసమర్థులుగా భావించే నాయకులను ఎన్నికల్లో ఓడించేందుకు భారత ఓటర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పడానికి ఫలితాలే నిదర్శనం సాంప్రదాయ పార్టీలు నిరుద్యోగం, అవినీతి, వేగంగా మారుతున్న తరం ఆకాంక్షలను పరిష్కరించడంలో విఫలమైతే.. మొదట వంశపారంపర్య రాజకీయాలకు ముగింపు పలకాలి. అది యువత, ప్రజల ఆగ్రహానికి ముఖ్య కారణం. రాజకీయ నాయకులు, కొంతమంది సంపన్నులకు కొమ్ముకాసే పరిస్థితులు ఇప్పుడు లేవు. జెన్ జీ ఎలాంటి నాయకుడికి జై కొడుతుందో ఊహించడం కష్టం. 1975 లో భారత యువత 75 ఏళ్ల జయప్రకాష్ నారాయణ్‌ను తమ నాయకుడిగా అంగీకరించారు. చాలా మంది రాజకీయ నాయకులు యంగ్‌గా కనిపించడానికి ప్రయత్నిస్తారు. యంగ్‌గా కనిపించే దుస్తులు ధరిస్తారు. కానీ పనితీరును సైతం యువ ఓటర్లు గమనిస్తుంటారు. ఎందుకంటే జెన్ జీ కూడా చాలా తెలివైనవారు !!!

# ద్వేషపు కుట్రలు ఇంకానా?



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రాలు, సామాజిక నేపథ్యాలు, చారిత్రక అనుభవాలు వేర్వేరు. ఒక్కటి కానే కావు. ఈ ప్రాథమిక సత్యాన్ని కొందరు విశ్లేషకులు పదే పదే మర్చిపోవడం, లేదా మర్చిపోయినట్టు నటించడం తీవ్ర విచారకరం. తెలంగాణది కేవలం ఒక రాష్ట్రం మాత్రమే కాదు, అది ఉద్యమాల పోరుగడ్డ, ఆత్మగౌరవ ప్రతీక. ఈ చరిత్రను, ఈ నేల మనస్తత్వాన్ని, ఇక్కడి ప్రజల సున్నితత్వాన్ని అర్థం చేసుకోకుండా చేసే వ్యాఖ్యలు, విశ్లేషణలు లేదా ట్రోలింగ్ సహజంగానే ప్రతిస్పందనకు దారితీస్తుంది.

రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ జర్నలిస్ట్, ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇటీవల చేసిన రాజకీయ విశ్లేషణపై విమర్శలు రావడం వేరు. కానీ ఆయన క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్ చేయడం దిగజారుడుతనానికి నిదర్శనం. ఇదే అదనుగా తెలంగాణ ఆలోచన దృక్పథం కలిగిన ఇతర జర్నలిస్టులను కూడా విమర్శించడం దారుణం. ఇక్కడ ఎవరూ నాగేశ్వర్ విశ్లేషణను గుడ్డిగానో, పూర్తిగానో సమర్థించలేదు. కానీ, విమర్శల పేరుతో సాగు తున్న వ్యక్తిగత వేధింపులను, అతివాద ధోరణిని మాత్రమే ప్రశ్నిం చారు. ఒకరి వ్యాఖ్యలను వంక పెట్టుకొని మొత్తం తెలంగాణ జర్న లిస్టులనే లక్ష్యంగా చేసుకోవడం ఎంతవరకు సమంజసం? మరి తెలంగాణ సమాజం ఎప్పుడైనా ఆంధ్ర జర్నలిస్టులను ఇలా దూషించిందా?

జర్నలిస్టులు ప్రజా సమస్యలకు గొంతుకగా నిలుస్తారు. గ్రామం నుంచి ప్రపంచం వరకు, స్థానిక సమస్యల నుంచి పాలస్తీనా సంక్షోభం వరకు, పౌరహక్కుల నుంచి ప్రజాస్వామ్య విలువల వరకు మాట్లాడటమే పత్రికా స్వేచ్ఛ. అధికార దుర్వినియోగాలను ఎండగట్టి, నిజాలు రాసినందుకు ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల చరిత్ర ఈ నేలకు తెలుసు. అయితే, ప్రాణాలిచ్చే జర్నలిస్టులు ఉన్నట్టే, విద్వేషాన్ని రగిల్చే వాళ్లు కూడా మన చుట్టూరా ఉంటారు. తప్పు చేసేవారిని కచ్చితంగా గుర్తించి విమర్శించాలి, కానీ అందరినీ ఒకే గాటన కట్టి తీర్పు చెప్పడం సరికాదు. మహిళల బిల్లుపై సోషల్ మీడియాలో ఎంత విద్వేషాన్ని కక్కారో తెలంగాణ సమాజం చూసింది. పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కేసులో ఏ మీడియా నిజం చెప్పింది? ఏ మీడియా రాజకీయ ప్రయోజనాల కోసం కథనాలను వాడుకున్నది? ఇవన్నీ ప్రజలు గమనించలేదని అనుకుంటే పొరపాటు.

పచ్చ మీడియాలో ప్రతిరోజూ తెలంగాణపై విద్వేషపూరిత వార్తలు, వక్రీకరణలు, ఎటకారాలు కనిపిస్తూనే ఉంటాయి. అయినా ఇక్కడి ప్రజలు ప్రతిసారీ దీన్ని రెండు రాష్ట్రాల మధ్య గొడవగా మార్చలేదు. ఇక్కడి వీధుల్లోనే కార్పొరేట్ కార్యాలయాలు పెట్టుకొని, తెలంగాణ అసలు సమస్యలను, పేదల కష్టాలను తొక్కేసే మీడియా సంస్థలు కొన్ని ఉన్నాయి. టెండర్లు, కాంట్రాక్టులు, రాజకీయ ఎజెండాల కోసం మాత్రమే వార్తలు రాస్తూ, ఆ తర్వాత మళ్లీ తెలంగాణపైనే విషం చిమ్మే ఇటువంటి సంస్థలను ప్రజలు గమనిస్తున్నారు.

ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు, తెలంగాణ విద్వేషం అని మాట్లాడుతున్న వాళ్లకు ఒక్కటే ప్రశ్న. మొన్ననే కదా హైదరాబాద్ నడి మధ్యలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ పాట పాడనని చెప్పిన గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో సగౌరవంగా ప్రతిష్ఠించుకున్నాం. 'కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందన్న వాళ్ల తాలూకా' సినిమాలను కూడా ఆదరించాం. మరి నిజంగా ఎవరు ఎవరిని ద్వేషిస్తున్నారు? మా మీద అక్కసు, అసూయ, ఎటకారాలు వెళ్లగక్కిన వారిని 'వాళ్లు కూడా మన తెలుగు వాళ్లే కదా' అని ఎన్నోసార్లు పెద్దమనసుతో ఊరుకున్నాం. కానీ, ఇటువంటి ద్వేషపూరిత ధోరణులు, ప్రాంతీయ అహంకారాలు, నిరంతర అవమానాలే గతంలో తెలంగాణ ఉద్యమానికి పునాది వేశాయని మర్చిపోవద్దు. అందుకే ఈ అంశాన్ని మళ్లీ రెండు రాష్ట్రాల ప్రజల పంచాయితీగా మార్చే ప్రయత్నం చేయకండి.

ప్రస్తుతం కొందరు రాజకీయ శక్తులు, పెయిడ్ ఆర్టిస్టులు, కొన్ని మీడియా వర్గాలు ప్రొఫెసర్ నాగేశ్వర్ వివాదాన్ని కావాలనే పెద్దది చేసి, రాజకీయ లాభాలు పొందాలని చూస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ రాజకీయ ఆటలను గుర్తించాలి. లేనిపక్షంలో అభివృద్ధి, ఉపాధి, విద్య, వ్యవసాయం, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన రెండు రాష్ట్రాలు.. విద్వేష రాజకీయాల బారిన పడి వెనక్కి వెళ్లే ప్రమాదం ఉన్నది. ప్రాంతాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండొచ్చు, కానీ ప్రజల మధ్య విద్వేషం వద్దు. ఇక ఇక్కడి కొందరు పెద్దలు ఎవరి పార్టీ వైభోగం తెలంగాణలో రావాలని పచ్చని కలలు కంటున్నారో, ఏ పార్టీలో ఉండి ఎవరికి వత్తాసు పలుకుతున్నారో, ఎవరి విగ్రహాలు నిలబడుతున్నాయో, ఎవరి కార్యాచరణలు నడుస్తున్నాయో, ఎవరి పార్టీ ఫండ్లు ఏ ఊర్లోకి చేరుతున్నాయో, ప్రజల మీద ఎవరి పేర్లను రుద్దాలని చూస్తున్నారో, తెలంగాణ సమాజం నిశితంగా పరిశీలిస్తున్నది. ఎంతమందిని కొన్నా, ఎంత ప్రచారం చేసినా.. తెలంగాణ అస్తిత్వం ముందు, ఉద్యమాల చరిత్ర ముందు ఏ విగ్రహాలు, ఏ పేర్లు, ఏ రాజకీయ హడావుడీ శాశ్వతంకావు. కాలగమనంలో ఇవన్నీ నామరూపాలు లేకుండా పోతాయనే సోయి.. ఈ సమాజానికి ఉన్నది.

ఉద్యమాలతో నిలిచిన నేల ఇది. ఎవరి మాటలు, ఎవరి ఎత్తుగడలు, ఎవరి ఆశలు ఏ దారికి తీసుకెళ్తాయో గుర్తించే తెలివి ఈ మట్టికి ఉన్నది. ఎన్నో అణచివేత రాజకీయ వ్యూహాలను చూసి, ఎన్నో అధిపత్యాలను తట్టుకొని, సమయం వచ్చినప్పుడల్లా వాటి నిజస్వరూపాన్ని బట్టబయలు చేసిన చరిత్ర తెలంగాణది. అందుకే... మీ ఎత్తుగడలు మీరు కొనసాగించండి. మీ మాటలు మీరు చెబుతూ ఉండండి. మేం చూస్తూనే ఉంటాం. ఎందుకంటే తెలంగాణకు అన్నీ గుర్తుంచుకోవడం తెలుసు... సరైన సమయంలో జవాబు చెప్పడం కూడా తెలుసు! తెలంగాణ సోయి ముందు ద్రోహుల కుట్రలు సాగవు, తస్మాత్ జాగ్రత్త!

# కాలాతీత బాల్యం



'టామ్.' జవాబు లేదు. 'ఒరేయ్ టామ్.' పోలీ పెద్దమ్మ పిలుపునకు ఇప్పుడు ప్రపంచం నలుమూలలా ఓ అని వినబడుతుంది. టామ్ అమెరికాలో మాత్రమే లేడుగా! వాడు ఆఫ్రికాలోనూ ఉన్నాడు, అనకాపల్లిలోనూ ఉంటాడు. అల్లరి, సాహసం కలగలిసిన ప్రతి పిల్లాడూ టామే! 1876 జూన్ 9న 'పుట్టిన' టామ్ సాయర్‌కు ఇప్పుడు 150 ఏళ్లు! కానీ ఆ తుంటరికి వయసనేది అయిపోతుందా? టామ్ సదాబాలుడు, సరదా బాలుడు; పోలీ పెద్దమ్మనే కాదు, సకల ప్రపంచాన్ని తన అల్లరి చేష్టలతో ఏలిన కౌబాలుడు. 'ది అడ్వెంచర్స్ ఆఫ్ టామ్ సాయర్' నవలను మార్క్ ట్వెయిన్ కేవలం పిల్లల కోసమే రాయలేదు. 'పెద్దవాళ్లు తమ చిన్నతనంలో తాము ఎలా ఉండేవారో, తమ ఆలోచనలు ఎలా ఉండేవో, తాము ఎలా మాట్లాడేవారో, చిత్రమైన సన్నివేశాల్లో ఎలా చిక్కుకునేవారో ఆహ్లాదకరంగా వారికి జ్ఞాపకం' చేసిందా నవల. ప్రపంచ సాహిత్య యవనికపై ఒక చిలిపి బాలుడి సాహసాలు ఇంతటి సుదీర్ఘ కాలం సజీవంగా ఉండటం సామాన్యమైన విషయం కాదు. ఇంటి గోడకు సున్నం వేయడాన్ని కూడా ఒక కళగా మార్చి, ఇతరులతో పని చేయించుకునే తెలివితేటలున్న టామ్ నేటి మేనేజ్‌మెంట్ గురువులకు ఆది గురువు. ఈ నవల రాకముందు, అమెరికన్ సాహిత్యం ఎక్కువగా యూరోపియన్ శైలిని అనుకరిస్తూ, నీతి సూత్రాలతో నిండి ఉండేది. కానీ ట్వెయిన్ అమెరికన్ మాండలికాన్ని, సామాన్యుల భాషను సాహిత్య గౌరవ పీఠంపై కూర్చో బెట్టాడు. 'ఆధునిక అమెరికన్ సాహిత్యం అంతా మార్క్ ట్వెయిన్ రాసిన ఒకే ఒక్క పుస్తకం నుండి పుట్టింది' అని 'ది అడ్వెంచర్స్ ఆఫ్ హకల్‌బెరీ ఫిన్' (1884) నవలను కొనియాడాడు ఎర్నెస్ట్ హెమింగ్వే. ఈ నవల టామ్ సాయర్‌కు పొడిగింపు అన్నది గుర్తుంచుకుంటే దాని బీజాలు మొదటే ఉన్నాయన్నది అర్థమవుతుంది.

కొన్ని కథలు రాసినా ట్వెయిన్‌కు ఇది తొలి నవల. మిసిసిపీ నది తీరాన ఉన్న హానిబాల్ గ్రామంలో గడిపిన తన సొంత బాల్య స్మృతుల నుంచే ట్వెయిన్ ఈ కథను అల్లుకున్నాడు. తనకు తెలిసిన ముగ్గురు అల్లరి పిల్లల లక్షణాలను కలిపి 'టామ్'ను సృష్టించాడంటారు. పేరును మాత్రం లోకల్ హీరో అయిన ఒక ఫైర్‌ఫైటర్ మీదుగా స్వీకరించాడు. ట్వెయిన్‌కు అతడు స్నేహితుడు కూడా. ఇద్దరూ కలిసి సాయంత్రాలు షికార్లు కొట్టేవాళ్లు. అందరికీ ఇష్టమైన హకల్‌బెరీ ఫిన్ పాత్రనేమో తన బాల్యమిత్రుడు టామ్ బ్లాంకెరీ షిప్ ఆధారంగా రూపొందించాడు. ట్వెయిన్ చుట్టూ ఎందరు టాములో! సిడ్ సాయర్, బెకీ థాచర్, జడ్జ్ థాచర్, జో హార్పర్, విడో డగ్లస్, ఇంజన్ జో లాంటి పాత్రలు కూడా మరిచిపోలేనివి. సినిమాలుగా, టీవీ ప్రోగ్రాములుగా, మ్యూజికల్సుగా అలరించిన టామ్ సాయర్, టైప్‌రైటర్ మీద రాసిన తొలి నవల అని ప్రచారంలో ఉంది. కానీ అది నిజానికి 'లైఫ్ ఆన్ ద మిసిసిపీ' (1883) అని మరోమాట! ఇదీ మార్క్ ట్వెయిన్‌దే కావడం గమనార్హం. పిల్లలు కేవలం మంచివాళ్లు లేదా చెడ్డవాళ్లు కాదు; వాళ్లు అల్లరి, భయం,సాహసం కలగలిసిన వాళ్లని ప్రపంచానికి చాటి చెప్పాడు ట్వెయిన్. ప్రకృతితో మమేకమవ్వడం, అన్వేషించడం నేటి పిల్లలు కోల్పోతున్న సహజ లక్షణాలు. చీకటి గుహల్లో నిధుల కోసం వెతికిన టామ్ మనకు ఇదే గుర్తు చేస్తాడు. నేటి డిజిటల్ యుగంలో, స్మార్ట్‌ఫోన్లకు బందీలైపోతున్న బాల్యానికి టామ్ సాయర్ ఒక తాళంచెవి. వందల ఏళ్లు గడిచినా, సమాజం ఎంత ఆధునీకరించబడినా మనుషుల్లోని అమాయ కత్వం, సాహస ప్రవృత్తి మారవు. అందుకే 'టామ్ సాయర్' కేవలం ఒక పుస్తకం కాదు, అది ప్రతి ఒక్కరి లోపల దాగి ఉన్న బాల్యానికి నిలువుటద్దం. ఈ 150వ వేడుకల సందర్భంగా మనలోని ఆ చిలిపి టామ్ సాయర్‌ను ఒకసారి నిద్రలేపుదాం! ఈ నవలను నండూరి రామమోహనరావు (1927--2011) టామ్ మన పక్కింటి పిల్లాడే అన్నంత హాయిగా తెలుగులోకి అనువదించాడు. రచయిత నామిని తన కొడుక్కు టామ్ సాయర్ అని పేరు పెట్టుకున్నాడు. టామ్ ఎంతటి తెలుగువాడో చెప్పడానికి ఇంతకంటే రుజువు అక్కర్లేదు. ఈ తిరుపతి టామ్ రచయితగా మారడం ఆ టామ్‌ను కన్నమార్క్ ట్వెయిన్‌కు తగిన నివాళి.

## గ్రీన్ కార్డులు...అమెరికా యూ టర్న్....

**ముంబై :** ఇటీవల అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) గ్రీన్ కార్డు దరఖాస్తులకు సంబంధించిన మార్గదర్శకాల్లో మార్పులపై చేసిన ప్రకటన గందరగోళానికి దారితీసింది. అమెరికాలో ఉంటూ శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకునే వలసదారులు.. ఇకపై తమ స్వదేశానికి వెళ్లి ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంటుందని తెలిపింది. దరఖాస్తులను కేసు వారీగా అధికారులు పరిశీలించి, ప్రత్యేక మినహాయింపునకు అర్హులా? కాదా? అని అంచనా వేయాలని స్పష్టం చేసింది. దీంతో వలసదారుల్లో ఆందోళన వ్యక్తం కాగా.. యూటర్న్ తీసుకుంది.అమెరికాలో వలసదారులకు శాశ్వత నివాసం హోదా కల్పించే గ్రీన్ కార్డు నిబంధనల విషయంలో డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం వెనక్కి తగ్గింది. గ్రీన్ కార్డు దరఖాస్తు ప్రక్రియను వలసదారులు తమ స్వదేశంలో చేసుకోవాల్సి ఉంటుందని ఇటీవల అమెరికా చేసిన ప్రకటన గందరగోళానికి దారితీసిన విషయం తెలిసిందే. అయితే, పాత విధానం ప్రకారం అమెరికాను విడిచి వెళ్లాల్సిన అవసరం లేదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ప్రకటించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలను వెలువరించింది.ఇదేమీ విస్తృతస్థాయి విధాన మార్పులు కాదని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం వివరణ ఇచ్చింది.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..

ప్రభుత్వం బాధ్యత వహిస్తూ వికలాంగుడైన 3నెలల బాలుడి కుటుంబానికి రూ.50లక్షల నష్టపరిహారం ఇవ్వాలి..

బాలుడికి జీవితాంతం వైద్యం,విద్యను ప్రభుత్వమే భరించాలి..

సీపీఐ(ఎం)వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్

**ఖమ్మం,జూన్01(సూర్యరేఖ)** ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ పసికందు వికలాంగుడిగా మారిన సంఘటన అత్యంత దారుణమని,ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం)వైరా డివిజన్ కార్యదర్శి భూక్యావీరభద్రం డిమాండ్ చేశారు.సోమవారం వైరా బోడేపూడి భవన్‌లో సీపీఐ(ఎం) డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన తలపాటి సూర్యకాంత్, రేణుక దంపతులకు జన్మించిన కవల పిల్లల్లో ఒక బాలుడికి ఆరోగ్య సమస్యలు ఉండటంతో మార్చి4వ తేదీన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారని తెలిపారు.రక్తం ఎక్కించే సమయంలో కాన్యులా అమర్చిన ప్రాంతంలో వాపు వచ్చినప్పటికీ కుటుంబ సభ్యులు పలుమార్లు వైద్యులకు చెప్పినా పెద్ద సమస్య కాదని నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.వాపు తగ్గకపోవడం, చేయి నల్లగా మారడంతో మళ్లీ ప్రశ్నించగా ప్రైవేటులో స్కానింగ్ చేయించుకోవాలని సూచించడం వైద్యుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.స్కానింగ్ నివేదికలో చేతి కణజాలం తీవ్రంగా దెబ్బతిన్నట్లు తేలడంతో హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించగా,అక్కడి వైద్యులు చేయి పూర్తిగా దెబ్బతిన్నం దున తొలగించడం తప్ప మార్గం లేదని చెప్పారని వివరించారు.దీంతో పసికందు జీవితాంతం వికలాంగుడిగా మారడం అత్యంత బాధాకరమని అన్నారు.ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, వైద్యుల నిర్లక్ష్యం నిరూపితమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50లక్షల నష్టపరిహారం ప్రకటించాలని,




బాలుడికి జీవితాంతం ఉచిత వైద్య సేవలు,కృత్రిమ అవయ వాల ఏర్పాటు, అవసరమైన పునరావాస సదుపాయాలు కల్పించాలని కోరారు.బాలుడి విద్యా బాధ్యతను కూడా ప్రభుత్వమే స్వీకరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వైద్యరంగంపై సరైన పర్యవేక్షణ నిర్వహించడంలో విఫలమవుతోందని అందువల్లే ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు చోటుచేసు కుంటున్నాయని భూక్యా వీరభద్రం విమర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సక్రమమైన విధానాన్ని ప్రభుత్వం అనుసరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని అయన తెలిపారు.ఈ మీడియా సమావేశంలో సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,సీపీఐ(ఎం)వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తుము సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గంలో పర్యటనలు ఇన్చార్జి పదవి కోసం ప్రయత్నాలు.

మదన్ లాల్ వారసురాలు రెడీ..

తండ్రి ఆశయాల సాధన కోసమే రాజకీయాల్లోకి

బానోత్ మనీషా లక్ష్మి..

**కారేపల్లి,జూన్01(సూర్యరేఖ)** వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ రాజకీయాల్లో వారసురాలు రాజకీయ అరం గేట్రం చేశారు.వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుమార్తె మనిషా లక్ష్మి రాజకీయాల్లోకి వచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారు.ఆమె వైరా నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుంది అందులో భాగంగానే గత కొన్ని రోజులుగా వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.వైరాతో పాటు నియోజవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన మదన్ లాల్ వర్ధంతి సభలో పాల్గొన్నారు.గత ఏడాది మే27వ తేదీన మదన్ లాల్ గుండె పోటుతో మృతి చెందారు ఆయన మృతి తర్వాత వైరా బిఆర్ఎస్ రాజకీయాల్లో కొత్త అనిశ్చితి నెలకొంది దీంతో మదన్ లాల్ వర్గీయులు ఆయన భార్య బానోతు మంజులను టిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజాక్షేత్రంలోకి దింపగా ఆమె నియోజవర్గంలో పర్యటించారు కాగా కొంత వారం రోజుల నుంచి మదన్లాల్ కుమార్తె మనిషా లక్ష్మి నియోజవర్గంలో పర్యటిస్తున్నారు.మనిషా లక్ష్మి భర్త అశోక్ కోల్ ఇండియాలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా పని చేస్తున్నారు.అనూహ్యంగా మంజుల స్థానంలో ఆమె కుమార్తె వైరా బిఆర్ఎస్ రాజకీయాల్లో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశ మైంది.గృహిణిగా ఉన్న మంజుల కంటే బీటెక్ చదివిన విద్యావంతురాలుగా. ఆమె కుమార్తె మనిషాలక్ష్మిని బిఆర్ఎస్ పార్టీ లో కొనసాగిస్తే టికెట్టు వచ్చే అవకాశం ఉంటుందని ఆమె రంగంలోకి మదన్లాల్ వర్గీయులు దింపినట్లు సమాచారం. బిఆర్ఎస్ ఇన్ చార్జి కోసం తీవ్ర పోటీ.. వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి



పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది గత నెల రోజుల క్రితం వరకు ఈ పదవి కోసం భానోత్ మంజుల ప్రయత్నించారు. అయితే ప్రస్తుతం ఆమె స్థానంలో కుమార్తె మనిషా లక్ష్మి పోటీ పడుతున్నారు.అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి బిఆర్ఎస్ జిల్లా నాయకులు లకావత్ గిరిబాబు,ఏనుకూరు నుంచి బాదావత్ బాలాజీ నాయక్,ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన మాజీ జడ్పిటిసి వీరునాయక్ కూడా ఇన్చార్జి పదవి కోసం పోటీపడుతున్నట్టు తెలుస్తుంది అయితే బిఆర్ఎస్ అధిష్టానం మాత్రం ఇన్చార్జిని నియమించే విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నట్టు సమాచారం.ప్రస్తుతం నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ సభ్యతాలు కోసం ఇన్చార్జిగా ఖమ్మంకు చెందిన నేత,ఆర్జెసి కృష్ణను అధిష్టానం నియమించింది అయితే ఆయన నియామకంతో వైరా నియోజకవర్గ0 ఇన్చార్జి పదవిని ఇప్పట్లో టికెట్టు ఆశించే వారికి కేటాయించే అవకాశం లేదని స్పష్టమైనది.అనుహయంగా మదన్ లాల్ కుమార్తె మనిషాలక్ష్మి రాజకీయ రంగ ప్రవేశం చేయడం ప్రస్తుత వైరా నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాశమైనది.

## ఏఐ ఆధారిత వర్క్‌ఫ్లో మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు పేటెంట్ సాధించిన

తెలంగాణ యువ ఆవిష్కర్త వరుణ్ అనీష్ రెడ్డి

**హైదరాబాద్,జూన్01(సూర్యరేఖ)** అమెరికాలోని అమెజాన్ సంస్థలో ఐటీ ప్రొఫెషనల్‌గా పనిచేస్తున్న వరుణ్ అనీష్ రెడ్డి యెరువ ఆడపిటివ్ వర్క్‌ఫ్లో ఎగ్జిక్యూషన్ కంట్రోల్ సిస్టం యూసింగ్ హైబ్రిడ్ రూల్– బేస్డ్ అండ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ డెసిషన్ ఫ్యూషన్ విత్ డైనమిక్ వెయిటింగ్ అనే శీర్షికతో పేటెంట్‌ను ప్రచురించి విశిష్ట ఘనత సాధించారు.తెలంగాణకు చెందిన వరుణ్ అనీష్ రెడ్డి యెరువ,విజయ్ కుమార్ రెడ్డి యెరువ,జయంతి రెడ్డి ల దంపతుల కుమారుడు.ఆయన హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీస్ ),గచ్చిబౌలిలో పాఠశాల విద్యను పూర్తి చేశారు.అనంతరం గీతం విశ్వవిద్యాల యం,హైదరాబాద్ నుండి ఇంజినీరింగ్ పట్టా పొందారు.తర్వాత అమెరికాలోని నార్తర్న్ ఇల్లినాయిస్ యూనివర్సిటీ,డీకాల్బ్ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని సంపాదించారు.ఈ పేటెంట్‌లో ప్రతిపాదించిన ఆవిష్కరణ,డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ వాతావరణాల్లో వర్క్‌ఫ్లో నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడానికి రూపొందించబడిన ఒక ఆధునిక వర్క్‌ఫ్లో ఎగ్జిక్యూషన్ కంట్రోల్ సిస్టమ్.ఈ వ్యవస్థ రూల్–బేస్డ్ నిర్ణయ విధానాలను మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ)ఆధారిత ప్రిడిక్టివ్ అనలిటిక్స్‌ను సమన్వయం చేసి,వర్క్‌ఫ్లో అమలు, వనరుల కేటాయింపు,టాస్క్ షెడ్యూలింగ్ మరియు పరస్పర ఆధారిత ప్రక్రియల నిర్వహణను మెరుగుపరుస్తుంది.ఈ ఆవిష్కరణలోని ముఖ్య విశేషం మెటా–డెసిషన్ కంట్రోలర్ ఇది రూల్–బేస్డ్ అవుట్‌పుట్‌లను మరియు ఏఐ ఆధారిత అంచనాలను డైనమిక్ వెయిటింగ్ మెకానిజం ద్వారా సమన్వయం చేస్తుంది.దీని ద్వారా వ్యవస్థ వర్క్‌ఫ్లో



పనితీరును నిరంతరం పర్యవేక్షించి,నిర్ణయాల్లో ఏర్పడే విభేదాలను పరిష్క రించి,అమలు పరామి తులను స్వయంచాల కంగా సర్దుబాటు చేస్తూ గరిష్ట సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని నిర్ధారిస్తుం ది.ఈ సాంకేతికత వర్క్ ఫ్లో అమలులో స్థిరత్వాన్ని పెంచడం, పనితీరులో వచ్చే హెచ్చుతగ్గులను తగ్గించడం,అలాగే పెద్ద స్థాయి కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల్లో సర్వీస్ లెవల్ అగ్రిమెంట్స్ (స్లాస్) అమలును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.క్లౌడ్ కంప్యూటింగ్,ఎంటర్‌ప్రైజ్ ఆటోమేషన్,కృత్రిమ మేధస్సు వ్యవస్థలు మరియు తదుపరి తరం డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ సాంకేతికత విస్తృత వినియోగ అవకాశాలను కలిగి ఉంది.ఈ విజయంతో వరుణ్ అనీష్ రెడ్డి యెరువ పరిశోధన,ఆవిష్కరణలు మరియు సాంకేతిక అభివృద్ధి పట్ల తన అంకితభావాన్ని మరోసారి నిరూపించారు.ఆయన సాధించిన ఈ ఘనత తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలవడమే కాకుండా,యువ ఇంజినీర్లు,పరిశోధకులు మరియు ఆవిష్కర్తలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.ఈ విశిష్ట విజయాన్ని సాధించిన వరుణ్ అనీష్ రెడ్డి యెరువకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాం క్షిస్తున్నాము.

## ఆదివాసీ నాయకుల అరెస్టు అవమానుషం..

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్ సింగ్

**ఉట్నూర్,మే01(సూర్యరేఖ)** ఆదిలాబాద్ పట్టణ పరిధి170 ప్రభుత్వ భూమిలో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఆదివాసీ ప్రజలకు పట్టాలు అందించాలని డిమాండ్ తో ఈనెల 2వ తేదీ మంగళవారం ప్రగతిభవన్ ముట్టడి" కార్యక్రమం సందర్భంగా సోమవారం వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్ సింగ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమాయక ఆదివాసీ ప్రజల పైన పోలీసుల దౌర్జన్యం రేవంత్ సర్కార్ పిరికిపంద చర్యగా భావిస్తున్నాం.. పోలీస్ కష్టడిలో ఉన్నా ఆదివాసీ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి..

కాంగ్రెస్ లచ్యతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ నరేందర్ నాయక్

లచ్య తండా జీపిలోని సొమ్లా తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన..



**మరిపెడ,జూన్ 01(సూర్యరేఖ)** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ లచ్య తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ నరేందర్ నాయక్ అన్నారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సొమ్లాతండాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,పనుల నాణ్యత,నిర్మాణ దశలపై ఆరా తీశారు. లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు,అవసరమైన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనులలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేదల స్వగృహ కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పేదలకు తగిన న్యాయం చేసిందని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ సర్వసభ్య సమావేశంలో నాయకులకు ఘన సత్కారం..

**మందమర్రి,జూన్01(సూర్యరేఖ)** మందమర్రిలోని సీఆర్ క్లబ్‌లో జరిగిన ఏఐటీ యూసీ సర్వసభ్య సమావేశం సందర్భంగా జాతీయ,రాష్ట్ర స్థాయి బాధ్యతల కు ఎన్నికైన నాయకులను





ఘనంగా సన్మానించారు.ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్యఅతిథిగా హాజరై,ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు అక్బర్ అలీ,తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి కార్యవర్గ సభ్యుడు సాధనవేణి ప్రభాకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎగ్గేటి రాజేశ్వరరావులను అభినందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజల్లో అవగాహన,చైతన్యం పెంపొందిం చడంలో ప్రజానాట్యమండలి కళాకారులు విశేష పాత్ర పోషించారని అన్నారు.ముఖ్యంగా ప్రభాకర్, రాజేశ్వరరావులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండి పనిచేశారని గుర్తుచేశారు.మంచిర్యాల జిల్లా నుంచి నాయకులు జాతీయ,రాష్ట్ర స్థాయి పదవులకు ఎన్నిక కావడం జిల్లాకు గౌరవప్రదమైన విషయమని పేర్కొన్నారు.ఈ బాధ్యతలు కేవలం హోదాలు మాత్రమే కాకుండా,కార్మిక వర్గం,ప్రజా సంఘాల అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశాలని అన్నారు.ఎన్నికైన నాయకులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ,కార్మిక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,దాగం మల్లేష్,భీమనాధుని సుదర్శన్,జీఎం స్ట్రక్చర్ సభ్యులు,ఏరియా నాయకులు,ఫిట్ కార్యదర్శులు,పిట్ కమిటీ,సేఫ్టీ కమిటీ సభ్యులు,కార్మిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదర్‌గూడలోని జనప్రియ మార్వెల్ అపార్ట్‌మెంట్ భారీ అగ్నిప్రమాదం..



**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)చీ** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ హైదర్‌గూడలోని జనప్రియ మార్వెల్ అపార్టుమెంటులోని ఓ ఫ్లాట్‌లో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.ఉదయం11గంటల ప్రాంతంలో మూడో అంతస్తులోని తాళం వేసి ఉన్న ఓ ఫ్లాట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో భయాందోళనకు గురైన పక్క ఫ్లాట్‌ల నివాసితులు బయటకు పరుగులు తీశారు.అనంతరం అపార్ట్‌మెంట్ వాసులు పోలీసులకు,అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్లాట్‌లో ఎవరూ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఘటనకు సంబంధించిన వివరాలను ఫైర్ ఎస్ఐ చంద్రానాయక్ వెల్లడిస్తూ.. .హైదర్‌గూడ జనప్రియ మార్వెల్ అపార్ట్‌మెంట్ మూడో అంతస్తులోని ఫ్లాట్ నంబర్ 305లో సందీప్,రేఖ దంపతులు నివాసం ఉంటున్నారని తెలిపారు.ప్రతి రోజులాగే ఉదయం పూజగదిలో దీపం వెలిగించి ఇద్దరూ ఉద్యోగాలకు వెళ్లారని చెప్పారు. ప్రమాదవశాత్తు దీపం కారణంగా మంటలు చెలరేగి పూజగది,కిచెన్ పూర్తిగా దగ్ధమయ్యాయని, ఫ్లాట్‌లోని ఇతర గదులు కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయని తెలిపారు.ఈ అగ్నిప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించిందని, ఇంట్లోని పలు పరికరాలు అగ్నికి ఆహుతయ్యాయని పేర్కొన్నారు.ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ స్తంభం విరిగినా పట్టించుకోని అధికారులు..

**కరెంటు లేక నీటి కోసం అవస్థలు పడుతున్న గ్రామస్థులు..**



**ఆదిల్‌పేట,జూన్01(సూర్యరేఖ)** ఆదిల్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలో గోదారి రాములు నివాసం ఎదుట ఉన్న విద్యుత్ స్తంభం విరిగి పడిపోయి ఒక రోజు దాటినా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.స్తంభం విరిగిపోవడంతో గ్రామంలోని కొంత ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్ అంతరాయం కారణంగా బోరు మోటార్లు పనిచేయక నీటి సరఫరా పూర్తిగా దెబ్బతిందని స్థానికులు తెలిపారు.తాగునీటితో పాటు నిత్యావసర అవసరాలకు కూడా నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ మరమ్మతు పనులు ప్రారంభం కాలేదని గ్రామస్థులు ఆరోపించారు.విరిగిన స్తంభం అక్కడే ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**నిజాంపేట,జూన్1(సూర్యరేఖ)** మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన శంకరయ్య రూ.40,500,ఆకుల రమేష్ గౌడ్ రూ.21000,బక్కన్న గారి చంద్ర గౌడ్ రూ.15000, మ్యాదరి శ్యామల రూ.8500,లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు సోమవారం బిజెపి నాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ కుమార్,తీగల స్వామిగౌడ్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వనగా నిలవడం..ప్రతి రైతుకు గర్వకారణం



**ఖమ్మం,జూన్01(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ఆయిల్ ఫామ్ కార్యక్రమం అమలలో తెలంగాణ రాష్ట్రం,దేశము లోనే నెంబర్ వన్ గా నిలిచింది. న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ వ్యవసాయ సదస్సులో కేంద్ర ప్రభుత్వమే ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపింది.2021నుండి2026వరకు దేశంలో.పామ్ ఆయిల్ సాగు విస్తీర్ణాన్ని కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేయగా,దాంట్లో తెలంగాణ రాష్ట్రంలోనే 40శాతం పామాయిల్ విస్తీర్ణం సాగు అయిందని కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం తేలింది.తెలంగాణ రాష్ట్రాన్ని పామాయిల్ సాగు విస్తీర్ణంలో . నెంబర్ వన్ గా చేయాలనే సంకల్పంతో ఉన్న తెలంగాణ ప్రభుత్వం,అందుకు తగ్గిన విధంగా చర్యలు చేపడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయశాఖ అంటేనే కీలకం..దాంట్లో స్వయంగా వ్యవసాయాన్ని నమ్ముకున్న వ్యక్తి ఆ శాఖకు మంత్రిగా ఉండటం అందరి అదృష్టం.

## వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో తాగునీటి సరఫరా, నీటి ఒత్తిడి సమస్యలు,కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు, లీకేజీల నివారణ,మురుగునీటి నిర్వహణ తదితర అంశాలపై వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజా,జీఎం సంతోష్ కుమార్,లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని,నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.అలాగే పాత పైప్‌లైన్‌ల కారణంగా తరచూ ఏర్పడుతున్న లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని,అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.మురుగునీటి సమస్యలు అధికంగా ఉన్న కాలనీలలో ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.సమావేశంలో అధికారులు నియోజకవర్గంలో కొనసాగుతున్న వాటర్ వర్క్స్ పనుల పురోగతిని వివరించగా,ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు,సాయి జన్ శేఖర్, నాయకులు మహేష్ కుమార్ గౌడ్,పంగ మహేందర్ రెడ్డి,లతోపాటు వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరాంఘర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద జరుగుతున్న పనులను పరిశీలించిన

**రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)** ఆరాంఘర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకు ఫ్లైఓవర్ కింద ఇరువైపుల ఉన్న సర్వీస్ రోడ్డును సోమవారం ఉదయం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారుల బృందంతో కలిసి పర్యవేక్షించినారు.ఫ్లైఓవర్ కింద ఇరువైపుల ఉన్న సర్వీస్ రోడ్డు,ర్యాంపు నిర్మాణ పనుల తీరును పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వీలైనంత తొందరగా పనులన్నీ పూర్తి కావాలన్నారు.రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ వెంట ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ విభాగం,టౌన్ ప్లానింగ్ విభాగం,యూబీడీ విభాగం అధికారులు,తదితరులు ఉన్నారు.

## హబ్సిగూడ-నాచారం ఐఐసిటి వద్ద రోడ్డు విస్తరణకు చర్యలు..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** నాచారం ప్రధాన రహదారిపై హబ్సిగూడ నుంచి నాచారం వైపు వెళ్లే మార్గంలో ఉన్న ఐసిటి ఇన్‌స్టిట్యూట్ మరియు ఐసిటి క్వార్టర్స్ మధ్యనున్న బాటిల్‌నెక్ రోడ్డు సమస్య పరిష్కారానికి కీలక చర్యలు ప్రారంభమయ్యాయి.ఈ సమస్యపై గత కొంతకాలంగా నిరంతరం కృషి చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రయత్నాల ఫలితంగా, ప్రస్తుతం ఉన్న రహదారికి ఇరువైపులా సుమారు 20 అడుగుల చొప్పున స్థలం ఇవ్వడానికి సానుకూలంగా ఉన్నట్లు ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే,పెరుగుతున్న జనాభా,విద్యాసంస్థల వాహనాల రద్దీ,అలాగే చర్లపల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో రోజురోజుకు ట్రాఫిక్ ఒత్తిడి మరింత పెరుగుతోంది.ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారి మధ్య నుంచి తగిన వెడల్పుతో పూర్తి స్థాయి రోడ్డు విస్తరణ చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐఐసిటి డైరెక్టర్‌ను కోరారు.ఈ ప్రతిపాదనపై కేంద్ర కార్యాలయానికి నివేదిక పంపించి తదుపరి చర్యలు చేపడతామని డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించి, నాచారం--హబ్సిగూడ మార్గాన్ని ట్రాఫిక్ రహితంగా మార్చేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి కొనసాగుతోంది

## ప్రభుపూజారిని సత్కరించిన గంధమల్ల ఆనంద్ గౌడ్ బృందం..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్ 01(సూర్యరేఖ)** నాంపల్లి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భాజపా ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యలయ కార్యదర్శి ప్రభుపూజారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్,తో పాటు ఓబిసి రాష్ట్ర కమిటీ సభ్యుల బృందం ప్రభుపూజారిని శాలువాతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గంధమల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ... మీరు ఆనందంగా, ఆరోగ్యంగా ,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానాని అన్నారు.మీరు మీ జీవితం నిండు నూరేళ్లు సంతోషంగా సాగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కమిటీ సభ్యులు రామన్ సింగ్,సాయి,అడికే రాజు,లక్ష్మి,శ్రీనివాస్, నందు ,నాగరాజ్,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ పరువును అప్రతిష్ట పాలు చేసే కుట్ర..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్01(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుడు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక ఉద్దేశపూర్వకంగా పోస్టర్లు వేసి సోషల్ మీడియా ద్వారాఆయన పరువును అప్రతిష్ట పాలు చేయడాని కుట్రలకు తెరలేపారని ఈ ప్రచారాన్ని మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్,ఎంబీసీ సంక్షేమ సమితి త్రివంగ ఖండిస్తున్నదని మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎమ్.గురుచరణ్,మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాగి ప్రభాకర్, లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...ఈటెల ఏడుపే బిజెపికి శాపం అని ఫ్లెక్సీలలో చేసిన అసత్య ఆరోపణలు,రాష్ట్ర అధ్యక్షపదవి,కేంద్రమంత్రి పదవి రాలేదని వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు.వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .ఫ్లెక్సీలలో నేనే బిసి నాయకుడనని,నేనే ప్రత్యామ్నాయం అంటూ అవమాన కరమైన భాషను ఉపయోగించారని ఆవేదన వ్యక్తం చేసారు. మోదీ నాయకత్వంలో గెలిచినప్పుడు నా ఇమేజ్ తోనే గెలిచారనే అర్థం వచ్చేలా దుష్ప్రచారం చేశారని,బీసీ,ఎంబీసీ సమాజానికి చెందిన ఒక ప్రజాపతి నిదికి సంకుచిత రాజకీయ దురుద్దేశాలతో బహిరంగ అవమానించారని మండిపడ్డారు.పోలీసులు తగు చర్యలు తీసుకోని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలేయువ మంచ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు పుట్టపాక మహేందర్,ఎంబీసీ యువజన నాయకులు జి.నరేష్ షిండే,విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ..జరజాగ్రత్త

తారెత్తిస్తున్న ఎండలు,వడగాడ్పులు..
తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య అధికారులు..
పిల్లలు,వృద్ధులు,గర్భిణుల విషయంలో మరింత అప్రమత్తత అవసరం..
ఎండలో బయటకు వెళ్లకపోవడం శ్రేయస్కరం...
వడదెబ్బ తగిలినట్టు గుర్తిస్తే వెంటనే ఉపశమన చర్యలు చేపట్టాలి..
అవసరమైతే ఆస్పత్రికి తరలించాలి..





**మరిపెడ,జూన్ 01(సూర్యరేఖ)** రోజురోజుకూ వాతావరణంలో మార్పులతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.వేసవి నేల తల్లిని నిప్పుల కుంపటిగా మారుస్తోంది.ఉదయం 7గంటల నుంచే వేడితో ఇబ్బందులు పడాల్సి వస్తోంది.ఎండలో ఎక్కువగా తిరిగినా,పని చేసినా వడదెబ్బ(హీట్ స్ట్రోక్)కు గురయ్యే ప్రమాదం ఉంది.ఈ వేడి మరియు వడగాలుల నుండి రక్షించుకోకుండా ఏమాత్రం అలసత్వం వహించిన ఆసుపత్రి పాలు కావడం లేదా ప్రాణాంతకం కావచ్చు..కాబట్టి ప్రతి ఒక్కరూ ఎండ వేడి నుండి వడగాలుల నుండి రక్షించుకొనుటకు జాగ్రత్తలు పాటించాలి.ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు,గర్భిణీ మహిళలు జాగ్రత్తగా ఉండాలి.ఎండ తీవ్రత,వడగాలులు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.వడగాలులు,తీవ్ర ఎండ వేడిమితో ప్రజలు వడదెబ్బ బారిన పడే అవకాశం ఉంది.కాబట్టి ప్రతి ఒక్కరు వడగాలుల నుండి ఎండ వేడిమి నుండి రక్షించుకోవడం,తగు జాగ్రత్తలు పాటిస్తూ తమను తాము రక్షించుకోవడం అత్యంత అవసరమని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి సోమవారం తెలిపారు.

**వడదెబ్బ తగిలితే కనిపించే లక్షణాలు..**

అధిక శరీర ఉష్ణోగ్రత,శరీరం పొడిబారటం,దప్పిక ఎక్కువ కావడం ,వాంతులు,విరోచనాలు కావడం,నీరసం,దడ,ఆయాసం,గుండె వేగంగా కొట్టుకోవ డం,కన్ఫ్యూజన్,చిరాకు,సమయం తెలియకపోవడం, భ్రమలతో కూడిన ఆలోచనలు కలగడం,చివరిగా స్పృహ కోల్పోవడం.

**తీసుకోవాల్సిన జఓాగ్రత్తలు..**

ఇంటినుంచి బయటకు వచ్చే సమయంలోనే గొడుగు తీసుకువెళ్లాలి.తలకు క్యాప్ ధరించాలి.రోజుకు ఐదు నుంచి ఆరు లీటర్ల నీరు తప్పక తీసుకోవాలి.సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి.బయటి చిరుతిళు ,,ఫాస్ట్ఫుడ్,మద్యం, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలి.నూనె వినియోగం తగ్గించాలి.మసాలాలు,వేపుళ్లు,ఉప్పు,కారం అధికంగా తీసుకోవద్దు.ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి.వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. పుచ్చకాయ, కొబ్బరిబోండాలు..మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలి.కళ్లకు వేడి తగలకుండా సన్గ్లాసెస్ పెట్టుకోవాలి.ఉడికించిన పచ్చిమామిడికాయ రసంలో ఉప్పు జీలకర్ర కలిపి తాగితే వడదెబ్బ తగలదు.

**వడదెబ్బ తగిలితే ప్రాథమిక చికిత్స..**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి.చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలి.శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలి.ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచాలి ఉప్పు కలిపిన మజ్జిగ కానీ లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం కానీ త్రాగించాలి.ముఖ్యంగాచిన్నారులు,గర్భిణిలు,బాలింతలు,వృద్ధులు వడదెబ్బకు గురిగాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదు.వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

**ఎండలో తిరగొద్దు..**

**మరిపెడ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవిలి**

బాలింతలు,చిన్నారులు,వృద్ధులు ఎండలో తిరగరాదు.శరీరాన్ని డీహైడ్రేట్ చేసే మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి.కాఫీ,టీలు,శీతల పానీయాలు తగ్గించాలి.అధిక ప్రొటీన్, ఉప్పు,కారం,మసాలాలు,నూనె ఉండే ఆహార పదార్థాలు తగ్గించాలి.ఇళ్లల్లో అధిక వేడిని ఇచ్చే బల్బులను వినియోగించకూడదు.ఎండ ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో వృద్ధులు,చిన్నారుల పట్ల జాగ్రత్తలు అవసరం.చిన్న పిల్లలను బయటకి తీసుకువెళ్లినపుడు వారి రక్షణకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి.ఉదయం 10 గంటలలోపు,సాయత్రం 5 గంటల తర్వాత సమయాల్లో మాత్రమే బయటకు తీసుకువెళ్లాలి.అత్యవసరమై వెళ్లాల్సి వస్తే తలపై టోపీ లేక మెత్తడి దుస్తులు కప్పితీసుకువెళ్లాలి. వృద్ధులకు,చిన్నారులకు వేడి ప్రభావం తగిలితే వడదెబ్బ సోకే అవకాశం ఉంటుంది.వడదెబ్బ తగిలినవారిని వెంటనే స్థానిక ఆస్పత్రిలో చేర్చి సరైన సమయంలో వైద్య చికిత్స అందించాలి.

## భరత్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద సౌకర్యాలు..

అదనపు నిర్మాణాల కోసం రూ.21లక్ష నిధులు మంజూరు చేయించిన
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి
చేపట్టాల్సిన పనులను అధికారులతో కలిసి పరిశీలించిన వల్లపు శ్రీకాంత్ యాదవ్



**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** రామంతపూర్ భరత్ నగర్ లో కమ్యూనిటీ హాల్ వద్ద ప్రజలకు ఇబ్బందులు తప్పనున్నాయి.కమ్యూనిటీ హాల్ వద్ద ప్రజల సౌకర్యం కోసం అదనపు నిర్మాణాలను చేపట్టాల్సి ఉందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడి గతంలోనే రూ.21లక్షలు మంజూరు చేయించారు. తాజాగా భరత్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద అదనపు నిర్మాణం కోసం అధికారులతో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ కలిసి పరిశీలించారు.ఆలస్యం అయితే ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని,వెంటనే పనులు మొదలుపెట్టాలని అధికారులను కోరగా వారం రోజుల్లో ఈ పనులు మొదలుపెట్టి,వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మణ్,శ్యామ్ గౌడ్,రాజ కుమార్, రవీందర్ రావు,జోగులా వెంకటేష్, వాసు,నాగిరెడ్డి, అరవింద్ స్వామి,ముత్యంరెడ్డి,త్రిర్త,బాలరాజ్, నవీన్, సత్యనారాయణ,సునికి రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు శామ్యూల్,జంగయ్య,శ్రీధర్,జంగయ్య, బుల్లెట్ అశోక్,రాజకుమార్, శంకర్, చింటు మరియు తదితరులు పాల్గున్నారు.

## సీఎం పర్యటనకు ముందు బీఆర్ఎస్ శ్రేణుల అరెస్టు..



**మందమర్రి,జూన్01(సూర్యరేఖ)**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో మందమర్రి పట్టణంలో బీఆర్ఎస్,బీఆర్ఎస్వీ,బీఆర్ఎస్వై నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకు న్నారు.ఈ చర్యను ఖండించిన నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రతిపక్ష నాయకులు,కార్యకర్తలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడంలో ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని,కానీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు.ఆరు గ్యారంటీలు,ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించకుండా ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.రాజకీయ కక్షసాధింపుల కోసమే పోలీసు వ్యవస్థను వినియోగిస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలు సరైనవి కావని అన్నారు.ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని,భవిష్యత్తులో తగిన సమాధానం ఇస్తారని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థి సంఘాల నాయకులపై జరుగుతున్న అణచివేత చర్యలను వెంటనే నిలిపివేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్వై ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని,విద్యార్థుల హక్కుల సాధన కోసం పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మాజీ జడ్పిటిసి వేల్పుల రవీందర్,లౌడం రాజ్కుమార్, ఎండి ఫిరోజ్,సది,తోట సురేందర్,దాసరి నవీన్, సీపెల్లి సాగర్,మాసు వెంకటేష్,అందే శ్రీకాంత్,ఎండి పాషా తదితరులు ఉన్నారు.

## సింగరేణి మండలంలో బానోత్ మనీషాలక్ష్మి విస్తృత పర్యటన..

బిఆర్ఎస్ కార్యకర్తలో ఉత్సాహం
వ్యాపార సంస్థ ప్రారంభం..నాయకులు,కార్యకర్తలతో భేటీ..
పలువురి యోగక్షేమాలు తెలుసుకున్న మనీషాలక్ష్మి



**కారేపల్లి,జూన్01(సూర్యరేఖ)** వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుమార్తె బానోత్ మనీషాలక్ష్మి సోమవారం సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన కేకే ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వ్యాపార రంగంలో అడుగుపెట్టిన యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేస్తూ సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకొడోత్ జగన్ నాయక్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్--సుజాత కుటుంబ సభ్యులను కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు.కారేపల్లిలో ఉద్యమకారు డు,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సోముధుల నాగరాజును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా మైనారిటీ నాయకుడు ఎస్కే గౌసుద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొని స్థానిక నాయకులు,కార్యకర్తలతో సమావేశమ య్యారు.ఈ పర్యటనలో సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకొడోత్ జగన్ నాయక్, డోకేన రవీందర్,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్,సుజాత,ఎస్కే గౌసుద్దీన్,మాజీ సర్పంచ్లు జర్పాల హచ్చు,మోహన్,జడల కళ్యాణ్, ధారావత్ వికాస్,బానోత్ రాజేష్, మణికొండ నాగేశ్వరరావు,తెలగొల్ల రామారావు,మురళి,పేర్ని వెంకటేశ్వర్లు, పొడుగు హరీష్,రమేష్,మూతి కోటేశ్వరరావు,అజ్మీరా రవి,వెంకట్,ఖలీల్ ఖాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువు వైద్యాధికారి డిప్యూటేషన్ పొడిగించాలి..



**నిజాంపేట,జూన్01(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పశువైద్యాధికారి మణికుమార్,డిప్యూటేషన్ పొడిగించాలని కోరుతూ గ్రామ రైతులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నరేందర్ కు వినతి పత్రాన్ని అందించారు.డాక్టర్ మణికుమార్ విధుల పట్ల నిబద్ధతతో బాధ్యతయుతంగా పనిచేస్తూ పశు వైద్య సేవలపై రైతులలో విశ్వాసాన్ని పెంపొందించారు.కాబట్టి పశు పాలక రైతుల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని డిప్యూటేషన్ ను పొడగించాలని,గ్రామంలో ఆయన సేవలు అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ గేరిగంటి బాబు,వార్డు సభ్యులు దుర్గయ్య,రైతులుపెంటయ్య, సత్యనారా యణ,వెంకటేష్,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన కార్యదర్శులు..



**నిజాంపేట,జూన్01(సూర్యరేఖ)** మండలానికి సంబంధించి నూతన కార్యదర్శులుగా సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.నిజాంపేట కార్యదర్శిగా సరిత దేవి,రజాక్ పల్లి భాస్కర్,తిప్పనగుల్ల కవిత,చల్మెడ కార్యదర్శిగా శ్యామల పదవి బాధ్యతలు స్వీకరించారు.కల్వకుంట గ్రామా నికి ఇన్చార్జికి బాధితులు అప్పగించారు.నూతనంగా కార్యదర్శి పదవి బాధ్యతలు స్వీకరించిన శ్యామల,ను చల్మెడ గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేశం,పాలకవర్గం శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చల్మెడ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

డిసిసిఎస్ టిసెల్ అధ్యక్షులు రెడ్డినాయక్



**కామారెడ్డి,జూన్01(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని డిసిసి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్ తెలిపారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు సోమవారం టీపీసీసీ ఎన్నారై సెల్ అధ్యక్షులు పర్వీజ్ హైమత్,కౌన్సిలర్ మహమ్మద్ రజిత తోపాటు ఆయన ఢిల్లీ బయల్దేరి వెళ్లారు.వెళ్లే ముందు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. .కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని అన్నారు కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి షబ్బీర్ అలీ నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా కంచర్ల నరేష్ రెడ్డి..







**మరిపెడ,జూన్01(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా కంచర్ల నరేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన రామడుగు విజయనంద్ పదోన్నతిపై కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ కావడంతో, భువనగిరి మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న నరేష్ రెడ్డి మరిపెడకు కమిషనర్‌గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రామడుగు విజయనంద్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి సన్మానించారు. మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కంచర్ల నరేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ,పట్టణాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ తిరుపతి,పానుగోత్ రాములు,మెరుగు రాము,బోడ భాస్కర్,గుగులోత్ నీల లచ్చిరాం, బాదావత్ బేబీ రవి,గంట్ల గౌతం రెడ్డి,సుజాత మహిపాల్ రెడ్డి,జాటోత్ సురేష్,నాయకులు మహేందర్ ,కార్యాలయ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్‌ల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి..

సీఐటీయూ నాయకులు



**మందమర్రి,జూన్01(సూర్యరేఖ)** ఇటీవల ఫిల్టర్ బెడ్‌ల వద్ద వరుసగా చోటుచేసుకున్న కాపర్ వైర్ల చోరీ ఘటనల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) నాయకులు అధికారులను కోరారు.సివిల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం సోమవారం యూనియన్ ప్రతినిధులు సివిల్ అధికారులు దేవికుమార్, రాకేష్‌లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్,బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ.. .ఫిల్టర్ బెడ్‌ల వద్ద తగిన భద్రతా సిబ్బంది లేకపోవడం వల్ల దొంగతనాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.వరుస ఘటనల కారణంగా అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పంపు డ్రైవర్లు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లను తిరిగి కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.సివిల్ డిపార్ట్‌మెంట్‌లో సూపర్‌వైజర్ల కొరత కారణంగా పనుల పర్యవేక్షణలో సమస్యలు తలెత్తుతున్నాయని,అదనంగా ఒక సూపర్‌వైజర్‌ను నియమించాలని కోరారు.పదోన్నతులు పొందిన వాల్వ్‌మెన్‌కు అవసరమైన రెంచ్ పానాలు ఇప్పటికీ అందలేదని,ఫిట్టర్లకు కూడా పనిముట్లు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అవుట్‌డోర్‌లో విధులు నిర్వహించే పంపిణీ చేయాలని,పాత వాల్వ్ ఛాంబర్లకు మరమ్మతులు చేపట్టి ఇసుకతో నింపాలని సూచించారు.అలాగే యాక్టింగ్ ప్యానెల్ జాబితాను ప్రకటించి అర్హులైన కార్మికులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. చెమ్మాస్,సబ్బల్లు తదితర కొత్త పనిముట్లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సివిల్ అధికారులు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో పిట్ కమిటీ సభ్యులు,సివిల్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు, వాల్వ్‌మెన్,పంపు డ్రైవర్లు,కార్మికులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణత సాధించిన నల్లా కాన్షిరామ్





**హైదరాబాద్,జూన్01(సూర్యరేఖ)** ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్స్ (ఐఐటీ ఎంట్రన్స్ టెస్ట్)లో ఉత్తీర్ణత సాధించిన నాచారంకు చెందిన నల్లా కాన్షిరామ్.భారత దేశంలోనే అత్యంత ప్రతిష్టకమైన సాంకేతిక విద్య సంస్థలైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( ఐఐటీ)సంస్థలల్లో ప్రవేశం కోసం మే 17వ తేదీన దేశ వ్యాపితంగా 190000వేల మంది ఎగ్జామ్ రాశారు.అందులో కాన్షిరామ్ అల్ ఇండియా వైస్ గా 5407 ర్యాంకు సాధించారు.అంతకు ముందు ఏప్రిల్ లో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్ కు సుమారుగా 13లక్షల మంది హాజరవాగ 2లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు.అందులో నల్లా కాన్షిరామ్ 92 పర్సంటైల్ తో ఉత్తీర్ణత సాధించి. జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్ కు అర్హత సాధించారు. సందర్భంగా తను చదివిన కాలేజ్ సిబ్బందికి మరియు కోచింగ్ ఇన్స్టిట్యూట్ టీచర్స్ కి మరియు తల్లితండ్రులైన నల్లా రాధాకృష్ణ,చీరాల అన్నపూర్ణ, లకు కృతజ్ఞతలు తెలియజేశారు.తాను గొప్ప ఇంజనీర్ అయి రాష్ట్రానికి,దేశానికి పేరు తేవాలన్నదే కోరిక అని అన్నారు.

## వనం జయరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,సాయిజెన్ శేఖర్



**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాపూజీనగర్, సరస్వతినగర్ కాలనీ అధ్యక్షులు వనం జయరాజ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,సాయిజెన్ శేఖర్, లు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాచారం, హెచ్ఎంటినగర్ డివిజన్ల బారాస నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర నిర్మాణానికి విరాళం..



**శివంపేట,జూన్01(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని లింగోజిగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ మందిర నిర్మాణానికి తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా రూ.50వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సుబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ...ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు అరవింద్ గౌడ్,రాజు,నాగరాజు, నరహరి,భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందంజలో గాదెపాడు..

అలుపెరుగని నాయకుడు ప్రజలే దేవుళ్ళు.. సమాజమే దేవాలయం అని భావించే సర్పంచుల సంఘం అధ్యక్షుడు

సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్

ఉపాధి హామీ పనుల ప్రారంభం--తాగునీటి సమస్య నివారణకు బోరింగ్‌ల మరమ్మతులు






**కారేపల్లి,జూన్01(సూర్యరేఖ)** గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గాదెపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్యరంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో గ్రామపంచాయతీ పరిధిలోని పొడుగు లక్ష్మయ్య కుంట వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ భూక్యరంజిత్ కుమార్ ప్రారంభించారు.వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల సౌకర్యార్థం ఉదయం 5:30 గంటల నుంచే పనులు నిర్వహిస్తున్నారు.జాబ్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబం ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుని తమ పని దినాలను పూర్తిగా వినియోగించుకోవాలని సర్పంచ్ సూచించారు .ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను ఉపయోగించుకుని కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని చెప్పుకొచ్చారు. అదే సమయంలో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు కూడా చేపట్టారు. గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీకాలనీ, తండాతో పాటు మూడు గ్రామాల్లో బోరింగ్‌లకు ప్రెస్సింగ్ పనులు నిర్వహించి, మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు.మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయే సందర్భాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ఉపాధి, తాగునీరు,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తున్న సర్పంచ్ భూక్యరంజిత్ కుమార్ సేవలను గ్రామస్థులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యుడు కల్తి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ గూగుల్ కేవల,గ్రామ పెద్దలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## తెలంగాణ గుండె చప్పుడు ఈటెల రాజేందర్..

బీజేపీ రాష్ట్ర నాయకులు పంజా విజయ్ కుమార్



**నిజాంపేట,జూన్01(సూర్యరేఖ)** బీజేపీ అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజానాయకుడని,అలాంటి నాయకుడిపై ఇటీవల కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీ బీజేపీ రాష్ట్ర నాయకులు పంజా విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు అసత్య ప్రచారాలకు తెరలేపడం దురదృష్టకరమని అయన అన్నారు.రాజేంద్ర తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ,ప్రజల గొంతుకగా నిలుస్తూ,తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు. ఆయన రాజకీయ జీవితం పదవుల కోసం కాదు, ప్రజల కోసం అంకితమైన సేవా ప్రయానమని అలాంటి నాయకుడిపై అసత్య ప్రచారాలు తాత్కాలికం...ప్రజల విశ్వాసం శాశ్వతం... రాజేంద్ర నాయకత్వం తెలంగాణ భవిష్యత్తుకు భరోసా అన్నారు.

## బాధితుల పక్షాన అండగా నిలిచిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** రాఘవేంద్రనగర్ పోచమ్మగుడి సమీపంలో ఈనెల 26వ తేదీన జరిగిన యాక్సిడెంట్లో గాయపడ్డ బాధితురాలు గొలుసుల శోభ,కుంచం రాజు,లకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ బాధితులకు చికిత్స నిమిత్తం డిఈ.ఉమామహేశ్వరి నుండి రూ.31500 ఇప్పించడం జరిగింది.అలాగే వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ నుండి రూ.20వేలు ఇప్పించడం జరిగింది.మానవతా దృక్పథంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ రూ. 10వేలు సహాయం చేసి శివ నర్సింగ్ హోమ్ డాక్టర్ రమేష్ ని ఒప్పించి మరో రూ.20వేల బిల్లులు తక్కువ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి,విఠల్ యాదవ్, గొలుసుల ఎల్లయ్య,గొలుసుల వెంకటయ్య,కుంచపు పల్లపురాజు, చంద్రమౌళి, రాజు,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# బహుజన రాజ్యాధికార సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి..

తెలంగాణ రాజ్యాధికార పార్టీ సన్నాహక సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ పిలుపు

**మంచిర్యాల,జూన్ 01(సూర్యరేఖ)** తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం,భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు మంచిర్యాల జిల్లాలో సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి హడక్ కమిటీని ఏర్పాటు చేశారు.కమిటీ కన్వీనర్‌గా అల్లిసాగర్ యాదవ్,కో-కన్వీనర్‌గా కోరె రంజిత్ కుమార్ కురుమలను ఎన్నుకున్నారు.కొత్త బాధ్యతలు చేపట్టిన నాయకులకు పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.సమావేశంలో పలువురు యువకులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు.వారికి పటేల్ వనజ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సామాజిక న్యాయం,బహుజన వర్గాల రాజకీయ సాధికారత కోసం పార్టీ చీఫ్ మల్లన్న చేపట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. అణగారిన వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కల్పించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.బహుజన రాజ్యాధికార స్థాపన కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.జూలై 5న భువనగిరిలో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లావ్యాప్తంగా కార్యకర్తలు సమాయత్తం కావాలని,పెద్ద ఎత్తున సభకు హాజరై పార్టీ బలాన్ని చాటాలని పటేల్ వనజ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అర్కటి రవీందర్ యాదవ్,జిల్లా నాయకులు,మహిళా నాయకులు, యువజన ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



**చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం..**

**మాజీ భారత క్రికెటర్ వెంకటపతిరాజు**

విద్యార్థులను చదువుతో పాటు క్రీడలలో రాణించడానికి తమ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని భారత మాజి క్రికెటర్ వెంకటపతిరాజు పేర్కొన్నారు. సోమవారం కాటేదాన్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ను సందర్శించారు.స్థానిక నాయకులు సమాజ సేవకులు సానెం రాజుగౌడ్ వారిని శాలువాతో సన్మానించారు.అనంతరం వెంకటపతి రాజు మాట్లాడుతూ.. .విద్యార్థులు ఎక్కువగా క్రికెట్,ను ఆస్వాదిస్తున్నారని ,ఒలంపిక్స్‌లో అనేక క్రీడలు ఉన్నాయి,వాటిపై కూడా ఫోకస్ చేసి నేర్చుకోవాలని అన్నారు.చిన్న నాటి నుండే క్రికెట్ పట్ల శ్రద్ధ ఉన్న వారిని ప్రోత్సహించి శిక్షణకు పంపించాలని కోరారు.ఒక క్రికెట్ కాకుండా వారికి నచ్చిన క్రీడలలో ఆడించి నేషనల్ లేవల్లో గుర్తింపు వచ్చే విధంగా చూడాలని తెలిపారు.గెలుపు ఓటములు అందరికి సహజమే,క్రీడలలో ఆసక్తి చుపే వారిని ప్రోత్సహించండని అన్నారు.జీహెచ్ఎంసీ ఇలాంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వలన క్రీడాకారులను గుర్తించిన వారవుతారని అన్నారు.బాడ్మింటన్,కిక్ బాక్సింగ్,స్కేటింగ్ వంటి ఆటలు ఉన్నయాని తొందరలోనే బాక్స్ క్రికెట్, పికిల్ బాల్, వంటి క్రీడలు రానున్నాయనిస్పోర్ట్స్ కాంప్లెక్స్ గేమ్ ఇన్స్టక్టర్ మునీర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సానెం రాజుగౌడ్,మహేందర్, సురేందర్ చౌదరి,సాకెత్,కిక్ బాక్సింగ్ కోచ్,లు నర్సింగ్,కిరణ్ తదితరులు ఉన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి :

మాజీ భారత క్రికెటర్ వెంకటపతిరాజు

**రాజేంద్రనగర్,జూన్ 01(సూర్యరేఖ)**క్రీడలను కెరీర్‌గా ఎంచుకొని దేశానికి పేరు తెచ్చిన విధంగా కష్టపడాలని భారత మాజి క్రికెటర్ వెంకటపతిరాజు క్రీడాకారులకు సూచించారు.విద్యార్థులను చదువుతో పాటు క్రీడలలో రాణించడానికి తమ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని భారత మాజి క్రికెటర్ వెంకటపతిరాజు పేర్కొన్నారు.సోమవారం కాటేదాన్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ను సందర్శించారు.స్థానిక నాయకులు సమాజ సేవకులు సానెం రాజుగౌడ్ వారిని శాలువాతో సన్మానించారు.అనంతరం వెంకటపతి రాజు మాట్లాడుతూ...విద్యార్థులు ఎక్కువగా క్రికెట్,ను ఆస్వాదిస్తున్నారని, ఒలంపిక్స్‌లో అనేక క్రీడలు ఉన్నాయి,వాటిపై కూడా ఫోకస్ చేసి నేర్చుకోవాలని అన్నారు.చిన్న నాటి నుండే క్రికెట్ పట్ల శ్రద్ధ ఉన్న వారిని ప్రోత్సహించి శిక్షణకు పంపించాలని కోరారు.ఒక క్రికెట్ కాకుండా వారికి నచ్చిన క్రీడలలో ఆడించి నేషనల్ లేవల్లో గుర్తింపు వచ్చే విధంగా చూడాలని తెలిపారు.గెలుపు ఓటములు అందరికి సహజమే,క్రీడలలో ఆసక్తి చుపే వారిని ప్రోత్సహించండని అన్నారు.ప్రతి రోజు క్రీడల్లో సాధన చేస్తే ఏదో ఒక రోజు అద్భుతమైన విజయాలను సొంతం చేసుకోవచ్చని, సాధన చేయడం ద్వారానే ఇది సాధ్యమవుతుందన్నారు.విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు



ఎంతో ముఖ్యమని.. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు జీహెచ్ఎంసీ ఇలాంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వలన క్రీడాకారులను గుర్తించిన వారవుతారని అన్నారు.బాడ్మింటన్,కిక్ బాక్సింగ్,స్కేటింగ్ వంటి ఆటలు ఉన్నయాని తొందరలోనే బాక్స్ క్రికెట్, పికిల్ బాల్, వంటి క్రీడలు రానున్నాయనిస్పోర్ట్స్ కాంప్లెక్స్ గేమ్ ఇన్స్టక్టర్ మునీర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సానెం రాజుగౌడ్,మహేందర్, సురేందర్ చౌదరి,సాకెత్,కిక్ బాక్సింగ్ కోచ్,లు నర్సింగ్,కిరణ్ తదితరులు ఉన్నారు.

# హిందూ ఐక్యత వైపు సాగే ధర్మ గమనానికి నాంది ఈ సమ్మేళనం..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్01(సూర్యరేఖ)** ధర్మరక్షణ,హిందూ మతం,మన సంస్కృతి,సనాతన ధర్మ విశిష్టతను భావితరాలకు అందించడం కోసమై ,హిందువుగా జీవించు,గడపలోపలే కులం,గడపదాటితే హిందువులం, హిందువునని గర్వించు అంటూ జియాగూడ,కేశవస్వామి బస్తీ హిందూ సమ్మేళన నిర్వాహణ సమితి ఆధ్వర్యంలో జియాగూడ డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలోని మున్సిపల్ క్రీడా మైదానం వేదికగా ఆదివారం రాత్రి హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా లంగర్ హౌస్ శ్రీరామచంద్రస్వామి దేవాలయ పీఠాధిపతి శ్రీసంత్ మహాంత్ రాహుల్ దాస్ బాబా స్వామీజీ,ముఖ్య వక్తగా మహారాజ్,మహిళా వక్తగా పూర్వ శ్రీగాయత్రి లోహికర్,లు విచేసి ప్రసంగిస్తూ... కులం,వర్గము ,ప్రాంతము,భాష పేరుతో విడిపోవడం మన హిందువుల బలహీనత కాకూడదన్నారు.గడప లోపల కులం గడప దాటితే హిందువులం అనే నినాదం మన గుండెల్లో ప్రతిధ్వనించాలని సూచించారు.మన మధ్య ఎన్ని అంతరాలు ఉన్నా,సమాజ హితం కోసం వాటన్నింటినీ పక్కన




పెట్టాలని,విభజనలను వీడి,విద్వేషాలకు తావు లేకుండా ఒకరికొకరు తోడుగా నిలిచే సమసమాజాన్ని నిర్మించడమే ఈ సమ్మేళనాల ముఖ్యఉద్దేశ్యం అని పిలుపునిచ్చారు. బస్తి ప్రముఖ్ మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. హిందూ ధర్మం సంస్కృతి సనాతనమైనది.అది కేవలం గతం కాదు,ఈ దేశపు వర్తమానం అలాగే భవిష్యత్తు కూడా..నేటి వేగవంతమైన ప్రపంచంలో మన మూలాలను గౌరవించుకుంటూ,ఐకమత్యంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ఈ సమావేశంలో జీయాగూడ కేశవస్వామి బస్తీ హిందూ మహాసమ్మేళన నమితి అధ్యక్షులు బాలరాజ్,ప్ర.కార్యదర్శి మహేందర్ ,అమర్నాథ్ హిరోడే తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ కమిషనర్ ఎల్లారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూన్01(సూర్యరేఖ)** ఏ.ఎస్.రావునగర్ డివిజన్ కమలానగర్‌కు చెందిన మాజీ మున్సిపల్ కమిషనర్ కమలానగర్ మాజీ అధ్యక్షులు ఎల్లారెడ్డి అకాల మరణంచెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ఎల్లారెడ్డి మృతి వారి కుటుంబానికి తీరని లోటని,కమలానగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఆయన అందించిన సేవలు మరువలేనివి, సీనియర్ పౌరుల సంక్షేమం కోసం, సంఘం అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది.ఆయన సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు సంఘ సభ్యులకు ఆదర్శప్రాయం.ఆయన జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మనతోనే ఉంటాయి.కమలానగర్ ప్రజలు ఆయన సేవలను చిరకాలం గుర్తుంచుకుంటారు”అని కొనియాడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ఈదురుగాలులు, అకాల వర్షంతో భారీ నష్టం

బాధితులను పరామర్శించిన సర్పంచ్ ఎండీ ఇబ్రహీం



**నేన్నెల్, జూన్ 1( సూర్య రేఖ** నేన్నెల్ మండల కేంద్రంలోని నేన్నెల గ్రామ పంచాయతీ 12వ వార్డు బొప్పారం గ్రామంలో ఆదివారం రాత్రి వీచిన భారీ ఈదురుగాలులు, అకాల వర్షం కారణంగా తీవ్ర నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన మాదిరెడ్డి లింగయ్య ఇంటి పైకప్పు దెబ్బతినడంతో పాటు ఇంటి భాగం కూలిపోగా, నారా చంద్రయ్య ఇంటి పైకప్పు ఎగిరిపోయింది. అలాగే గ్రామంలో మూడు విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న నేన్నెల గ్రామ సర్పంచ్ ఎండీ ఇబ్రహీం వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించేలా చర్యలు చేపట్టారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా స్తంభాలను బొప్పారానికి తరలించి పునరుద్ధరణ పనులను వేగవంతం చేశారు. అలాగే మండల రెవెన్యూ అధికారితో (ఎంఆర్వో) మాట్లాడి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పల్లె నర్సయ్య, స్వామి, కుమార్, నాగేష్, రమేష్, కిట్టు, మహేష్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రతే ప్రథమ లక్ష్యం.సింగరేణి కార్మికులకు ప్రత్యేక అవగాహన



**మందమర్రి,జూన్01 (సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేసే దిశగా మందమర్రి ఏరియాలో ప్రత్యేక భద్రతా అవగాహన వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కార్పొరేట్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో జూన్1నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ కేకేఓసీపీ ప్రాజెక్టును సందర్శించి కార్మికులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఓబీ ఆఫ్‌లోడింగ్ విభాగానికి చెందిన కార్మికులకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించిన జీఎం, ఉద్యోగుల ప్రాణ భద్రతే సంస్థకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.పనుల నిర్వహణలో భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు సేఫ్టీ ఆపరేటింగ్ విధానాలను ప్రతి ఉద్యోగి పాటించాలని సూచించారు.వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం,పని ప్రదేశంలో అప్రమత్తత, యంత్రాల నిర్వహణలో జాగ్రత్తలు ప్రమాదాల నివారణకు కీలకమని ఆయన తెలిపారు. వారోత్సవాల సందర్భంగా ఏరియాలోని వివిధ గనులు, ప్రాజెక్టుల్లో భద్రతా అవగాహన కార్యక్రమాలు,శిక్షణా సదస్సులు నిర్వహించనున్నట్లు సింగరేణి అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, మేనేజర్ రామరాజు,ఇంచార్జి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,సేఫ్టీ ఆఫీసర్ పైడయ్య,ఎక్స్‌ప్రెస్‌వే జీఎం దినేష్ చౌదరి తదితర అధికారులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి..

ఎమ్మెల్యే మదన్మోహన్

**కామారెడ్డి,జూన్01(సూర్యరేఖ)** వనమహోత్సవ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఈ దిశగా ప్రజలందరూ చురుకుగా భాగస్వాములు కావాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పిలుపునిచ్చారు.సోమవారం రామారెడ్డి మండలంలోని రామారెడ్డి,గిద్ద గ్రామాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజాపాలన- ప్రగతిప్రణాళికలో భాగంగా జూన్1నుంచి12వ తేదీ వరకు నిర్వహించే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు,వనమహోత్సవ మొక్కల నాటే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా కామారెడ్డి డివిజన్ అటవీ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ...జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల అటవీ ప్రాంతం ఉందని,అందులో అనేక రకాల వృక్షజాలం, వన్యప్రాణులు ఉన్నాయని తెలిపారు.ఇటీవల పెద్దపులి కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించినట్లు పేర్కొన్నారు.అడవులు,వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని,వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఇంటింటా మొక్కలు నాటాలని సూచించారు.అనంతరం లెమన్ గ్రాస్,కలబంద,ఇన్సులిన్ మొక్కలు తదితర ఔషధ మొక్కలను



ప్రదర్శిస్తూ వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.అలాగే మోదుగ విస్తరాకులు,ఇప్ప పూల సేకరణ ద్వారా టీ,ఇప్ప లడ్డూలు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి గ్రామీణ మహిళా సంఘాలకు ఉపాధి,ఆదాయ వనరులు కల్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బండి ప్రవీణ్,మొగుళ్ల సరిత, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్,ఎస్సై రాజశేఖర్,మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి,ఏపీవో ధర్మారెడ్డి,అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

మరిపెడలో జీలుగ,జనుము సబ్సిడీ విత్తనాల పంపిణీ ప్రారంభం..

**మరిపెడ,జూన్01(సూర్యరేఖ)** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట(జీలుగ,జనుము) విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.సోమవారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జీలుగ,జనుము సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,మండల వ్యవసాయశాఖ అధికారి వీరాసింగ్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ...రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని,వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం,పచ్చిరొట్ట ఎరువులను ప్రోత్సహించడం,భూసారాన్ని మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ఈ ప్రత్యేక సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జీలుగ,జనుము వంటి పచ్చిరొట్ట పంటలు భూమిలో సేంద్రియ పదార్థాల శాతాన్ని పెంచి,తదుపరి పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తాయని వివరించారు.అనంతరం ఏఓ వీరాసింగ్ మాట్లాడుతూ..రైతులు విచ్చలవిడిగా యూరియా వాడుతున్నందున దాని వినియోగం తగ్గించి పొలాలను సారవంతం చేసేందుకు గానూ జీలుగ,జనుము విత్తనాలను ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తుందన్నారు.రసాయన ఎరువులు వేయడం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయన్నారు.తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పొలాల్లో జీలుగ,జనుము విత్తనాలు వేసి 40 నుంచి 45 రోజుల వయస్సులో భూమిలో కలియ దున్నితే భూమి సారం,పోషకాలు,సూక్ష్మ జీవులు పెరిగి పంట దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని తెలిపారు.రైతులకు జీలుగ మరియు జనుము విత్తనాలను 50శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు



తెలిపారు.జీలుగు విత్తనాలు 30 కిలోల బస్తా ధర రూ.4,905 కాగా,50 శాతం సబ్సిడీతో రైతులు రూ.2,452.50 మాత్రమే చెల్లించాలన్నారు.అలాగే జనుము విత్తనాలు 40 కిలోల బస్తా ధర రూ.6,220 ఉండగా, రైతు రూ.3,110లు చెల్లించాలన్నారు.రైతులు పట్టా పాస్‌బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకుని సంబంధిత ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం మరియు ప్రాథమిక సహకార సంఘం (పీఏసీఎస్) మరిపెడలో విత్తనాలను పొందవచ్చని సూచించారు.అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీకాంత్,అన్వేష్,అశోక్,రాజేంద్ర ప్రసాద్,స్రవంతి,అనూష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాడింది బిజె పే..ఫలితాన్ని కాజేసింది అధికార పార్టీ.!

**రామాయంపేట,జూన్01(సూర్యరేఖ)** రామాయంపేటలో జొన్నలకేంద్రం ప్రారంభోత్సవం వివాదం.! రైతుల హక్కుల కోసం పోరాడి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సాధించిన బిజెపి నాయకత్వాన్ని పూర్తిగా పక్కన పెట్టి ప్రారంభోత్సవం నిర్వహించడం రాజకీయ కక్ష సాధింపునకు నిదర్శనమని బిజెపి రామయంపేట మండలశాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రజల కోసం శ్రమించిన ప్రజాప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధుల అవమానం--బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి భారతీయ జనతా పార్టీ -- రామాయంపేట మండలశాఖ రామాయంపేట మార్కెట్ యార్డులో ప్రారంభించిన జొన్నల కొనుగోలు కేంద్రం కార్యక్రమానికి మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావుని ఆహ్వానించకపోవడం, అలాగే జొన్నల కొనుగోలు కేంద్రం కోసం గత 45 రోజులుగా నిరంతరంగా కృషి చేసిన భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులను,సర్పంచులను పూర్తిగా పక్కన పెట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం అత్యంత బాధాకరమైన మరియు ఖండించదగిన విషయం..జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు,దంతపల్లి సర్పంచ్ బాలరాజ్,లక్ష్మాపురం సర్పంచ్ నవీన్ గౌడ్,అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, ఇతర పార్టీ నాయకులు కలిసి ఎంపీ రఘునందన్ రావు ద్వారా జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, ఎమ్మార్వోలను కలిసి రైతుల సమస్యను వివరించి కేంద్రం మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు.ఇంత కృషి చేసిన వారిని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించకుండా,వారు అక్కడికి చేరుకునేలోపే కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రజాప్రతినిధుల గౌరవాన్ని దెబ్బతీసే చర్య. ప్రజల కోసం పోరాడి సాధించిన ఫలితాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దొంగచాటుగా ప్రారంభించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం..ఈ ఘటనపై భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక ఎమ్మార్వో ని కలిసి జరిగిన విషయాన్ని పూర్తిగా వివరించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు మెట్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.ఎమ్మార్వో ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ,బాధ్యులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు





రాగి రాములు, దంతపల్లి సర్పంచ్ బాలరాజ్,లక్ష్మాపురం సర్పంచ్ నవీన్ గౌడ్,రామాయంపేట కౌన్సిలర్ శంకర్ గౌడ్, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి,అలాగే దంతపల్లి, లక్ష్మాపూర్,అక్కన్నపేట తదితర గ్రామాల రైతులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.రాజకీయాల్లో భేదాభిప్రాయాలు సహజమే. కానీ ప్రజల కోసం కష్టపడి పనిచేసిన ప్రజాప్రతినిధులను అవమానించడం,కార్యక్రమాలకు దూరంగా ఉంచడం సరైన పద్ధతి కాదు.అధికారంలో ఉన్నవారు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను సమానంగా గౌరవించాల్సిన బాధ్యత ఉంది.అందువల్ల ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ రామాయంపేట మండల శాఖ డిమాండ్ చేస్తోంది.

## జూన్ 1నుంచి 8 వరకు ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలి..

ఎంసీపీఐ(యు)ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ

**బెల్లంపల్లి,జూన్01(సూర్యరేఖ)** ఎంసీపీఐ(యు)పార్టీ కేంద్ర,రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జూన్ 1నుంచి 8 వరకు నిర్వహించే ప్రచార, ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపునిచ్చారు .సోమవారం బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజలింగ్‌కు భారత రాష్ట్రపతికి ఉద్దేశించిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలోని ప్రజలు ,రైతులు,కార్మికులు,ఆదివాసీలు తీవ్ర సామాజిక,ఆర్థిక,పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.పెరుగుతున్న నిరుద్యోగం ,ద్రవ్యోల్బణం,నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల,వ్యవసాయ సంక్షోభం,పారిశ్రామిక రంగ క్షీణత,ప్రకృతి వైపరీత్యాలు వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్, సహజవాయువు,ఎరువుల ధరల పెంపును ఉపసంహరించుకోవడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)అమలు చేయడం ,రైతుల రుణమాఫీ,కార్మిక హక్కుల పరిరక్షణ,మహిళలు, ఆదివాసీలు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడం,రాజ్యాంగ హక్కులను కాపాడడం తదితర 16డిమాండ్ల సాధన కోసం ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్,రాజశేఖర్, రమేష్, ఖమ్మం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## స్మశాన వాటిక అభివృద్ధికి మున్సిపాలిటీ పూర్తి సహకారం:

చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి,జూన్01(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు మున్సిపల్ స్మశాన వాటిక అభివృద్ధిని మున్సిపాలిటీ అడ్డుకుంటోందనే ప్రచారం పూర్తిగా అవాస్తవం.. జూన్ 5న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశానికే తొలి ప్రాధాన్యత..జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నిబంధనల ప్రకారం అనుమతులు రాగానే తదుపరి చర్యలు వేగవంతం. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో ఉంది.అన్ని అనుమతులు పూర్తి కాగానే నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు పూర్తి నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తాం..ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం,అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ధ్యేయం..ప్రజల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..త్వరలోనే ఈ స్మశాన వాటికను అన్ని హంగులతో ఆదర్శవంతమైన సదుపాయంగా తీర్చిదిద్దుతాం..ఇప్ప ఉమారాణి శ్రీనివాస్,చైర్‌పర్సన్,కామారెడ్డి మున్సిపాలిటీ..



## కార్వాన్ ఇంచార్జి కావురి వెంకటేష్ ఆధ్వర్యంలో టి.ఆర్.ఎస్ పార్టీ అధినేత్రి కవితను కలసిన మహిళలు..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్01(సూర్యరేఖ)** తెలంగాణా రాష్ట్ర సేన పార్టీ స్థాపించిన తరువాత పార్టీ అధినేత్రి కవితను కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జి కావురి వెంకటేష్ ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గం మహిళలు భారీ సంఖ్యలో కలసి పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కావురి వెంకటేష్ మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణను సాధించడం,రాష్ట్ర హక్కులను పరిరక్షించడం,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే తమ పార్టీ ముఖ్యలక్ష్యమని కవిత స్పష్టం చేశారన్నారు.తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తన తనదైన శైలిలో మార్పు తీసుకురావాలని కోరుకొంటూ పార్టీని ఏర్పాటు చేసిన కవిత సూచన,సలహాలతో ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని కావూరి తెలిపారు.నియోజకవర్గంలో మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కార్వాన్ నియోజకవర్గం నుండి తెలంగాణా రాష్ట్ర సేన పార్టీ పోటీ చేస్తుందని,అభ్యర్థిని గెలిపించుకొంటామని అన్నారు.కవితను కలసిన వారిలో నర్మద,సుజాత, లక్ష్మి,పద్మా, స్వరూప,సుకన్య తదితర మహిళా నేతలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలి..





విజిలెన్స్ తహసీల్దార్ జి.లక్ష్మణ్

మరిపెడలో విత్తనాలు,ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు..

**మరిపెడ,జూన్01(సూర్యరేఖ)**జ రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందించాలని విజిలెన్స్ తహసీల్దార్ జి.లక్ష్మణ్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సూర్యతేజ ఏజెన్సీస్ మందుల దుకాణంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్,వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న విత్తనాలు,ఎరువుల నిల్వలు,విక్రయాల రికార్డులు మరియు సంబంధిత పత్రాలను పరిశీలించారు.అదేవిధంగా విత్తనాల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు,విత్తనాల కొనుగోలు ఇన్వాయిస్‌లు,ఎరువుల క్రయవిక్రయాల రికార్డులు,స్టాక్ వివరాలు తదితర పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులకు నాణ్యమైన,ధ్రువీకరించిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని,నాసిరకం లేదా అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వ్యవసాయ రంగంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను ప్రతి డీలర్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.విత్తనాలు,ఎరువుల విక్రయంలో ఎలాంటి అక్రమాలు జరిగినా,తప్పుడు బిల్లులు జారీ చేసినా లేదా నాణ్యత ప్రమాణాలను పాటించకపోయినా సంబంధిత డీలర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. రాకేష్,మరిపెడ మండల వ్యవసాయ అధికారి బి. వీరాసింగ్,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# రామయంపేటలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**రామాయంపేట,జూన్01(సూర్యరేఖ)** రైతులకు మద్దతుగా పిఏసిఎస్ ముందడుగు.. రైతులు పండించిన జొన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయాలని లక్ష్యంతో రామాయంపేట మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ప్రారంభించారు. ఈరోజు రామాయంపేట మున్సిపల్ పరిధిలో పాక్స్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బాజా చంద్రం,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి,డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు,గుగులోత్ రవి,బైరం స్వప్న కుమార్,మద్దెల మాధవి రమేష్,కో-ఆప్షన్ సభ్యులు చింతల రాధాభవాని యాదగిరి, గౌస్,మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చింతల స్వప్న స్వామి,కాంగ్రెస్ నాయకులు దాకి స్వామి,మోబిన్,దండు శివ, ఇనిశెట్టి అశోక్,సిద్దిరాములు,తొంటావాలి యాదగిరి, ఎర్రం సత్యం,సాదుల పరశు రాములు,దారం సంతోష్,కమల్,బైరం శంకర్,చిలుక విరాట్,డాకీ నాగేంద్ర,సుధీర్ గౌడ్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి..

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్



**ఉట్నూర్,జూన్01(సూర్యరేఖ)** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు.సోమవారం కార్యాలయంశ్రీశిని ర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.సిర్పూర్ యూ మండలం చప్రి గ్రామానికి చెందిన మెస్రం రాంబాయి తనకి భూమి పట్టా మంజూరు కల్పించామని, గుడిహత్నూర్ మండలం గుర్జ గ్రామానికి చెందిన ఊర్మిళ తనకి ఏదైనా ఉపాధి కల్పించామని అర్జీ కోరారు.గాదిగూడ మండలం పిప్రి గ్రామానికి చెందిన కొడప రాజా తనకి వాహనం లోన్ మంజూరు కల్పించామని అర్జీ కోరారు,దండేపల్లి మండలం లింగపూర్ గ్రామానికి చెందిన ఆత్రం సత్యనారాయణ తనకి ఆటో లోన్ ఇప్పించమని అర్జీ,జైనూర్ మండలం జంగం గ్రామానికి చెందిన సంజయ్ తనకి గురుకులంలో అడ్మిషన్ కొరకు అర్జీ కల్పించామని దరఖాస్తు పెట్టారు,వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజలు పింఛన్,ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,స్వయం ఉపాధి పథకాల మంజూరు,వ్యవసాయ,రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ..




**ఉట్నూర్,జూన్01(సూర్యరేఖ)** లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మజ్జిగ (బటర్ మిల్క్)పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని లోక ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మజ చేపట్టారు.సమాజసేవ అనేది కేవలం మాటల్లో కాకుండా చేతల్లోనూ ప్రతిఫలించాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు ప్రారంభించారు.ప్రజలకు సేవ చేయాలనే లోక ఫౌండేషన్ యొక్క సామాజిక బాధ్యతను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సుమారు 50మంది అధికారులు ,ఉద్యోగులతో పాటు ప్రజావాణికి విచ్చేసిన 300 మంది గిరిజన దరఖాస్తుదారులు మజ్జిగను స్వీకరించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ...ప్రజలకు అవసరమైన సమయంలో చిన్న సహాయం కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని,భవిష్యత్తులో కూడా లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.ప్రజల సంక్షేమం,ఆరోగ్యం మరియు సామాజిక బాధ్యతను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు,ప్రజలు లోక ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం చేసిన గ్రామసర్పంచ్ వార్డు మెంబర్లు..



**అందోల్,జూన్01(సూర్యరేఖ)** అల్గోల్ గ్రామం నుండి మన్నపూర్ గ్రామానికి బదిలీ అయినా పంచాయతీ కార్యదర్శి వసంతకు అల్గోల్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు.అలాగే అల్గోల్ గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని వార్డు సభ్యులు అలోక్ కుమార్ వారి సేవలను కొనియాడారు ఎనూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి దావీద్ రాజ్ కు స్వాగతం పలికి వారికీ ఘన సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు అలోక్ కుమార్,జ్యోతి, ఇంద్రమ్మ,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులుతదితరులు పాల్గొన్నారు,.

## వయస్సు దాటని స్నేహం..

గ్రామీణ జీవితంలో అనుబంధాల అందమైన దృశ్యం..



**కొల్చారం,జూన్01(సూర్యరేఖ)** కొల్చారం మండలం వివిధ గ్రామాలలో వృద్ధులు గ్రామంలో గ్రామీణ జీవితంలోని అనుబంధాలు,స్నేహ బంధాల విలువను ప్రతిబింబించే అరుదైన దృశ్యం స్థానికంగా కనిపించింది. గ్రామానికి సమీపంలోని రహదారి పక్కన చెట్ల నీడలో ఏర్పాటు చేసిన బెంచ్‌లపై పలువురు వృద్ధులు కలిసి కూర్చొని ప్రశాంతంగా కాలక్షేపం చేస్తూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారు.సాధారణ దుస్తులు ధరించి,చేతిలో కర్రలు పట్టుకుని,కొందరు వాకర్ సహాయంతో కదులుతున్న ఈ వృద్ధులు ప్రతిరోజూ ఒకచోట చేరి పరస్పరం మాట్లాడుకుంటూ సమయంగడుపుతున్నారు.వ్యవసాయ పనులు, కుటుంబ విషయాలు గ్రామంలో జరిగిన పాత సంఘటనలు వంటి అనేక జ్ఞాపకాలను వారు చర్చించుకుంటూ కనిపించారు.ఈ సందర్భంలో వారి మధ్య కనిపించిన ఆత్మీయత,నవ్వులు స్నేహ బంధాల బలాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.ప్రస్తుత వేగవంతమైన జీవితంలో వ్యక్తిగత సంబంధాలు తగ్గుతున్నతరుణంలో,గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సహజమైన కలయికలు సామాజిక అనుబంధాలను కాపాడుతున్నాయి.ముఖ్యంగా వృద్ధాప్యంలో ఒంటరితనాన్ని తగ్గించడంలో ఈ సమావేశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు.ఇలాంటి వేదికలు వృద్ధులకు మానసిక ప్రశాంతతను అందించడంతో పాటు,అనుభవాలను పంచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.గ్రామీణ సంస్కృతిలో భాగమైన ఈ తరహా సమావేశాలు తరం తరం మధ్య అనుబంధాలను బలపరచడంలో కూడా దోహదపడుతున్నాయి.వివిధ గ్రామంలో కనిపించిన ఈ దృశ్యం,స్నేహం వయస్సుతో సంబంధం లేకుండా కొనసాగుతుందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.

## హిందు వాహిని రాష్ట్ర సభ్యులుగా సుదర్శన్ గౌడ్. ఎంపిక..



**ధన్వాడ,జూన్01(సూర్యరేఖ)**హిందు వాహిని తెలంగాణ రాష్ట్ర సభ్యులుగా ధన్వాడకు చెందిన జుట్ల సుదర్శన్ గౌడ్ నియమితుల య్యారు.హైదరాబాదులోని నారాయణగూడ కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్ర హిందూ వాహిని కార్యవర్గ సమావేశంలో సుదర్శన్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ప్రస్తుతం సుదర్శన్ గౌడ్ హిందు వాహిని జిల్లా సంయోజక్ గా పనిచేసు_్నారు. ఏబీవీపీ విద్యార్థి సంస్థల్లో పనిచేస్తూ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అంచలంచెలుగా ఎదిగారు .స్వయంసేవక్ గా గుంటూరు హిందు వాహిని కార్యక్రమంలో చురుకుగా పని చేస్తున్నారు సుదర్శన్ గౌడ్ పనితీరును గుర్తించి రాష్ట్రస్థాయిలో బాధ్యతను అప్పగించారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ ను పలువురు అభినందించారు.అదేవిధంగా రాష్ట్ర సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## త్రిబుల్ ఐటీ కి ఎంపికైన నిరుపేద విద్యార్థి..



**ధన్వాడ,జూన్01(సూర్యరేఖ)** ధన్వాడకు చెందిన జోగు కార్తీక్ బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించారు.జోగు వెంకటేష్ కుమారుడైన కార్తీక్ చాలా నిరుపేద కుటుంబం... తండ్రి ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తూ విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదివించారు.ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షలు కార్తీక్ 551 మార్కులు సాధించి మండల రెండో టాపర్ గా నిలిచారు.ఈ సందర్భంగా కార్తీక్ ను పలువురు అభినందిం చారు.అదేవిధంగా సర్పంచ్ జ్యోతి కార్తీక్ ను శాలువాతో సత్కరించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి..

మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్

వాల్యతండా సర్పంచ్ నాగనాయక్ సొంత ఖర్చులతో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత..



**మరిపెడ,జూన్ 01(సూర్యరేఖ)** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఎస్ఐ గంద్రాతి సతీష్ అన్నారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వాల్య తండా సర్పంచ్ నాగనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల బహుమాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.విద్యతో పాటు క్రమశిక్షణ,సమయపాలన,మంచి నడవడి కూడా జీవితంలో విజయానికి కీలకమని చెప్పారు.విద్యార్థులు మొబైల్ ఫోన్లు,సోషల్ మీడియాను అవసరమైన మేరకే ఉపయోగించుకోవాలని,వాటికి బానిసలుగా మారకూడదని సూచించారు.ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.2,000,ద్వితీయ ర్యాంకు సాధించిన వారికి రూ.1,000,ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరాల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.2,000, రెండో ర్యాంకు సాధించిన వారికి రూ.1,000 చొప్పున నగదు ప్రోత్సాహకాలను తన సొంత నిధులతో అందజేసిన సర్పంచ్ నాగ నాయక్ ను ఎస్ఐ సతీష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,యువజన సంఘాల సభ్యులు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంబరపడ్డ తెలంగాణలో ఉద్యమకారులకు నిరాశే..

ఉద్యమకారులకు పింఛన్ ఇస్తాం..

భరోసానిచ్చిన కాంగ్రెస్ సర్కార్

నెరవేరని హామీ..

బుట్ట దాఖలైన ప్రజాపాలన దరఖాస్తులు..

రెండేళ్లు గడిచిపోయిన నెరవేరని హామీతో నిరాశలో ఉద్యమకారులు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది దరఖాస్తులు..

నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణ ఉద్యమానికి ఊపిచ్చిన ధన్వాడ మండలం









**ధన్వాడ,జూన్01(సూర్యరేఖ)**పల్లె పట్నం అనే తేడా లేకుండా ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం పార్టీలకతీతంగా యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాలుపం చుకున్నారు గల్లి గల్లిలో తెలంగాణ ఉద్యమం మారు మ్రోగే విధంగా ఉద్యమం ఎగిసిపడటంతో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందిఈ ఉద్యమంలో ఎంతోమంది యువకులు కేసులను సైతం లెక్కచేయకుండా జై తెలంగాణ నినాదాలతో మ రాష్ట్రం మకు కావాలని పోరాటం చేశారు అందరి పోరాటాలు ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది..ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ధన్వాడ మండలంలో చేసిన పోరాట గాథలు ఇప్పటికి ప్రజల గుండెల్లో సజీవంగానే ఉన్నాయి ఇక్కడ చేసిన వాళ్ళ ఉద్యమాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా నిలిచాయి..అప్పట్లో జై తెలంగాణ నినాదం చిన్న పిల్లవాడు పండు ముసలి వరకు ఒకటే జోరు మా రాష్ట్రం మాకు కావాలి అనే నినాదంతో ఉద్యమం ఊరూతలు ఊగించిది..రాష్ట్ర ఏర్పడ్డప్పటికీ ఉద్యమకారులకు న్యాయం జరగలేదన్న విమర్శలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.తెలంగాణ ఉద్యమకారులను ఉద్యమ పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ విస్మరించింది ఆ పార్టీని బొందలో పెట్టాలి ఉద్యమకారులకు న్యాయం చేస్తాం..ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అధికారం ఇవ్వండి.. అధికారంలోకి వచ్చిన వెంబడే తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామంటూ గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది..ఉద్యమ పార్టీ అని చెప్పుకునే బిఆర్ఎస్ మోసం చేసింది మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామంటూ పలుమార్లు ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అందరికీ గుర్తుంటే ఉంటాయి. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గత రెండేళ్ల క్రితం ప్రజాపాలన నిర్వహించి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు.ఈ ప్రజాపాలన దరఖాస్తులో ఆరు గ్యారెంటీ హామీలతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకొని కేసులు నమోదైన వారికి పింఛన్ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు.ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల వివరాలు కేసు నమోదు వివరాలను పొందుపరచాలని దరఖాస్తులు ఉంచారు. దీంతో చాలామంది తెలంగాణ ఉద్యమకారులు ప్రజాపాలన దరఖాస్తు తీసుకొని తమ చేసిన పోరాటాల వివరాలతో పాటు నమోదైన కేసు వివరాలను పొందుపరిచారు .కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ ప్రయత్నం పట్ల తెలంగాణ ఉద్యమకారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజాపాలనలో పింఛన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు.ఉద్యమ పార్టీ అని చెప్పుకునే బిఆర్ఎస్ మమ్మల్ని పూర్తిగా విస్మరించిందని విమర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లకు ఆహ్వానించడానికి స్వాగతిస్తూ ఎంతోమంది ఉద్యమకారులు పింఛన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు.స్వతంత్ర సమరయోధుల మాదిరిగా మాకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషమని అభినందిస్తూ వందలాదిమంది దరఖాస్తు చేసుకున్న ఇప్పటికీ మోక్షం లభించలేదు తెలంగాణ ఆవిర్భవ వేడుకలు జరుపుకుంటు న్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చలేదంటూ ఉద్యమకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు బుట్ట దాక లేనా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.ధన్వాడలో ఎగిసిపడ్డ ఉద్యమం .ధన్వాడలో తెలంగాణ ఉద్యమం కోసం యువకులు వివిధ పార్టీల నాయకులు అనేక ఆందోళన ... నిరసన కార్యక్రమాలు చేపట్టారుఇ క్కడ చేపట్టిన పలు నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా నిలిచాయి.అప్పటి నారాయణపేట ఎమ్మెల్యే దివంగత నేత ఎల్లారెడ్డి కారును ఉద్యమకారులు అడ్డుకున్నారు.ఈ సంఘటనలో పెద్ద ఉద్రిక్తతనే చోటుచేసుకుంది.ఈ సంఘటనలో పలువురి యువకులపై అప్పట్లో కేసులు నమోదయ్యాయి. మాజీ ఎంపిటిసి గౌని శ్రీనివాసులు తెలంగాణ ఉద్యమం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా అందర్నీ ఉత్సాహపరిచాయి. ధన్వాడలో పలువురు యువకులు రాష్ట్రం కోసం కిరోసిన్ పోసుకొని వాటర్ ట్యాంక్ పై ఎక్కి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన సంఘటనలు కూడా చోటుచేసుకు న్నాయి. ధన్వాడలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో ప్రస్తుతం ఎమ్మెల్సీ కోదండరామ్ తో పాటు కవిత పాల్గొని ఇక్కడ ఉద్యమకారులను ఉత్సాహపరి చారుప్రజా పాలనలో దరఖాస్తు ఇచ్చాం.. .తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేశాం..ఈ ఉద్యమంలో తమపై అనేక కేసులు నమోదు అయ్యాయి.ఉద్యమకారులకు న్యాయం జరగలేదు.ఉద్యమ పార్టీ అని చెప్పుకునే బిఆర్ఎస్ ఉద్యమకారులను విస్మరించింది .కాంగ్రెస్ ప్రభుత్వ మహామిచ్చిన ఇప్పటివరకు ప్రజాపాలన దరఖాస్తులకు మోక్షం రాలేదు విష్ణువర్ధన్ రెడ్డి,ధన్వాడ.. ఉద్యమకారుల దరఖాస్తు లు ఏమయ్యాయి..ఉద్యమ పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఏం చేయలేదని విమర్శించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది. ఉద్యమకారులకు పింఛన్ సౌకర్యం కల్పిస్తామని చెబితే నేను కూడా దరఖాస్తు చేసుకున్నాను.కానీ ప్రజాపాలన దరఖాస్తుకు మోక్షం లభించలేదు. తెలంగాణ ఉద్యమంలో నాపై కేసులు నమోదయ్యాయి ఇర్ఫాన్ అహ్మద్ ధన్వాడ

## జాదవ్ అక్షయకు మనస్ఫూర్తిగా అభినందనలు.!

**ఉట్నూర్,జూన్01(సూర్యరేఖ)**



?దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటైన జీ అడ్వాన్స్ లో,ఎస్టి కేటగిరీలో ఆల్ ఇండియా 162వ ర్యాంక్ సాధించడం గర్వకరణం.ఇది ఉట్నూర్ మండలం వడోని గ్రామానికి చెందిన జాదవ్ ఉత్తమ్(టీచర్)కి ఎంతో గర్వకారణం. ?అక్షయ కష్టపడి చదివిన చదువుకు,ఆమె తల్లిదండ్రుల ప్రోత్సాహానికి దక్కిన గొప్ప ప్రతిఫలం ఇది.ఐఐటీ (ఐఐటీ)లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో అడుగుపెట్టబోతున్న అక్షయ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తన లక్ష్యాలను విజయవంతంగా చేరుకోవాలని ఆశిస్తున్నాను.గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## మందమర్రి ఏఈవోగా మదిర రాజశేఖర్..




**మందమర్రి,జూన్01(సూర్యరేఖ)** వ్యవసాయశాఖలో జరిగిన సాధారణ బదిలీల నేపథ్యంలో మందమర్రి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా(ఏఈవో)మదిర రాజశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇంతకుముందు ఆయన చెన్నూర్ క్లస్టర్‌లో ఏఈవోగా విధులు నిర్వహించారు. మందమర్రి క్లస్టర్‌లో ఏఈవోగా పనిచేసిన ముత్యం తిరుపతి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం ఆసిఫాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో మదిర రాజశేఖర్ నియమితులయ్యారు .బాధ్యతలు స్వీకరించిన అనంతరం వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మదిర రాజశేఖర్ మాట్లాడుతూ...రైతులకు వ్యవసాయశాఖ సేవలను మరింత చేరువ చేస్తామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.అలాగే బదిలీపై వెళ్లిన ముత్యం తిరుపతి సేవలను వ్యవసాయశాఖ అధికారులు ప్రశంసించారు.మండలంలో ఆయన అందించిన సేవలు అభినందనీయమని పేర్కొంటూ,కొత్త స్థానంలోనూ విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొని నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ సిబ్బందికి కొత్త రిక్షాలు అందించాలి..

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సీనియర్ నాయకులు బండి నరసింహ



**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ పరిధిలోని ఎన్ఐఆర్డీ చౌరస్తా పరిధిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్,పారిశుద్ధ్య సిబ్బంది పాత,విరిగిపోయిన రిక్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నారని,వెంటనే నూతన రిక్షాలను అందించి పనులు సులువుగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సీనియర్ నాయకులు బండి నరసింహ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...రిక్షాల దుస్థితి కారణంగా సిబ్బంది శారీరకంగా ఇబ్బందులు పడుతూ తమ సమస్యలను చెప్పుకోలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.గతంలో మున్సిపాలిటీకి కొత్త రిక్షాలు వచ్చినప్పటికీ అవి ప్రస్తుతం ఎక్కడ వినియోగంలో ఉన్నాయో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు.ప్రస్తుతం వినియోగంలో ఉన్న అనేక రిక్షాలు మరమ్మతులకు కూడా పనికిరాని స్థితిలో ఉన్నాయన్నారు.అదేవిధంగా రిక్షాలు నడిపే,తోసే సిబ్బందిలో చాలామంది వయస్సు పైబడిన వారు ఉండటంతో తీవ్ర శ్రమకు గురవుతున్నారన్నారు.రిక్షాల కేటాయింపులో సిబ్బంది వయస్సు,ఆరోగ్య పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి..







అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠాధిపతులు దుర్గానందపురి స్వామీజీ,విశ్వహిందూ మాసపత్రిక సంపాదకులు ఆచార్య కాసిరెడ్డి వెంకటరెడ్డి

**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)**ధర్మాన్ని రక్షించడం అంటే కేవలం ఆచారాలను కాపాడుకోవడం కాదు,మన సంస్కృతి,సంప్రదాయాలు, విలువలు, జాతి గౌరవాన్ని పరిరక్షించడమని అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠాధిపతులు దుర్గానందపురి స్వామీజీ,విశ్వహిందూ మాసపత్రిక సంపాదకు లు ఆచార్య కాసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.అత్తాపూర్ సర్కిల్ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ శ్రీరామకృష్ణ హైస్కూల్ సర్కిల్ వద్ద నిర్వహించిన హిందూ సమ్మేళనం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో,వేలాది మంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.హిందూ ధర్మ పరిరక్షణ, భారతీయ సంస్కృతి పరిరక్షణ,యువతలో జాతీయ చైతన్యం పెంపొందించడం, సమాజంలో ఐక్యత,సామరస్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మహాసమ్మేళనం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుందన్నారు.ఉదయం 8 గంటలకు ప్రారంభమైన భారీ ర్యాలీలో మహిళలు, యువకులు, చిన్నారులు,వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అందులో భాగంగా భగవద్ధ్వజాలు,జై శ్రీరామ్ నినాదాలు,దేశభక్తి గీతాలు,భక్తి గీతాలతో మధుబన్ పరిసర ప్రాంతాలు ధర్మచైతన్యంతో మార్మోగాయి. హిందూ సమాజ ఐక్యతకు ప్రతీకగా సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత,సేవాభావం,దేశభక్తి పెరిగినప్పుడే బలమైన భారతదేశం నిర్మితమవు తుందని అన్నారు.భారతీయ సంస్కృతి ప్రపంచానికి మార్గదర్శ కమని, యువత తమ మూలాలను గుర్తుంచుకొని ధర్మం,సంస్కృతి,జాతీయత పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ మహా సమ్మేళనంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు.చిన్నారులు,యువత ప్రదర్శించిన భక్తి నృత్యాలు,దేశభక్తి గేయాలు,ప్రతిబింబించే నాటికలు,భారతీయ సంస్కృతిని చాటిచెప్పే కళాప్రదర్శనలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి.ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘన స్పందన లభించింది.సాంస్కృతిక కార్యక్రమాలు హిందూ సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ కార్యక్రమానికి మరింత శోభను తీసుకువచ్చాయి.కమిటీ అధ్యక్షులు బొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ. .హిందూ సమాజంలో ఐక్యత,సేవాభావం,సంస్కృతి పరిరక్షణ,యువతలో జాతీయ చైతన్యం పెంపొందించడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.సమాజ హితం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయడంలో కమిటీ అధ్యక్షులు బొల్లా శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి దానోజు శ్రీనివాస్,కోశాధికారి అడికె కిషోర్ కుమార్,ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి,సీతారాం పాండు,దొంత రాజు,జాయింట్ సెక్రటరీలు ఉత్తమ్, బాలస్వామి,రాజవర్ధన్ రెడ్డి,లక్ష్మణ్,ఉప కోశాధికారి చైతన్య,ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గంజి వెంకటేష్,ఏలప్ప,సతీష్,మీడియా కోఆర్డినేటర్లు నంద కిషోర్,విజయ్,కల్చరల్ కోఆర్డినేటర్లు లక్ష్మి, గాయత్రీ,సలహాదారులు మసున వెంకటేష్, మునిగిపాటి చంద్రయ్య,గోవింద్ రాజ్,సామల యాదయ్య,మహిపాల్,పోశెట్టి,మొగిలి కృష్ణతో పాటు వందలాది మంది స్వచ్ఛంద సేవకులు అహర్నిశలు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రేమావతిపేట మోడల్ మార్కెట్ ను పునరుద్ధరించాలి..






ప్రజాధనం వృధా కాకుండా చూడాలి..

కామన్ ప్లాట్ ఫాం ఎన్జీఓ క్రాంతివర్మ

**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)** ప్రేమావతిపేట మోడల్ మార్కెట్ ను పునరుద్ధరించాలని,ప్రజాధనం వృధా కాకుండా చూడాలని కామన్ ప్లాట్ ఫాం ఎన్జీఓ క్రాంతివర్మ అన్నారు.తొమ్మిదేళ్లుగా మూతపడడటంతో కోట్ల ప్రజాధనం వృథా అవ్వడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోట్లాది రూపాయల ప్రజాధనంతో 9సంవత్సరాల క్రితం రాజేంద్రనగర్ ప్రేమావతిపేటలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మోడల్ మార్కెట్ ఇప్పటివరకు తెరవకపోవడం పట్ల స్థానిక ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయన్నారు.ప్రజల సౌకర్యం కోసం కట్టిన ఈ భవనం నేడు దుమ్ము,ధూళితో శిథిలావస్థకు చేరిందన్నారు.తాళాలు వేసి ఉండడం వల్ల వెలుతురు,నిర్వాహణ లేక చిమ్మచీకటిగా మారి మందుబాబులకు, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్నారు.ఇది ప్రజాధనాన్ని వృథా చేయడమే కాకుండా, ప్రజా భద్రతకు ముప్పుగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక చిరు వ్యాపారులు,కూరగాయల విక్రయదారులు రోడ్లపైనే అమ్మకాలు సాగిస్తున్నారన్నారు.దీనివల్ల నిత్యం ట్రాఫిక్ జామ్‌లు,రోడ్డు ప్రమాదాలు,చైన్ స్నాచింగ్‌లు,సెల్‌ఫోన్ దొంగతనాలు విపరీతంగా పెరిగాయని స్థానికులు వాపోతున్నారని తెలిపారు.ఈ మోడల్ మార్కెట్ చుట్టూ వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఉద్యాన విశ్వవిద్యాలయం,పశువైద్య విశ్వవిద్యాలయంతో పాటు పలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయన్నారు.రోజూ వేలాది మంది విద్యార్థులు,ఉద్యోగులు ఇక్కడ రాకపోకలు సాగిస్తారన్నారు.ఈ మార్కెట్ తెరిస్తే వీరందరికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఉన్న అన్ని అడ్డంకులను తొలగించి మార్కెట్‌ను వెంటనే తెరవాలని,స్థానిక తోపుడు బండి వారు,కూరగాయల విక్రయదారులకు తక్కువ అద్దెకు షాపులు కేటాయించాలని,9 ఏళ్ల జాప్యానికి కారణమైన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని,అధికారులు,ప్రజాప్రతినిధులు,వ్యాపారులతో కమిటీ వేసి పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు..

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్,జూన్01(సూర్యరేఖ)** ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని,అందులో భాగంగానే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందించడం జరిగిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల గృహప్రవేశాల ఉత్సవం శంషాబాద్ మండలంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా సోమవారం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై,లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా రిబ్బన్ కట్ చేసి,సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి లబ్ధిదారుల కుటుంబాలకు నూతన గృహాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా లక్ష గృహప్రవేశాలు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.అందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో 3,144 ఇళ్లను లబ్ధిదారులకు అందించడం ఎంతో సంతోషకరమన్నారు.అందరికీ ఇల్లు-సురక్షిత నివాసం అనే లక్ష్యంతో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు,సొంత గౌరవాన్ని అందించడమే ఈ ప్రభుత్వ ధ్యేయమన్నారు.ప్రభుత్వం తోడుగా ఉంటూ ప్రతి కుటుంబానికి శుభాభినందనలు తెలియజేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు,గ్రామ పెద్దలు,గృహ నిర్మాణ శాఖ అధికారులు,భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.సొంత ఇంటి కల నెరవేరినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే,ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ వరి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం..





**రాజేంద్రనగర్,జూన్01(సూర్యరేఖ)** భారత ప్రధానమంత్రి,కేంద్రవ్యవసాయ శాఖ మంత్రి పిలుపుమేరకు నేల ఆరోగ్య పరిరక్షణ,వనరుల సమర్థ వినియోగం,సుస్థిర వ్యవసాయ విధానాల ప్రోత్సాహం లక్ష్యంగా భారతీయ వరి పరిశోధనా సంస్థ(ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్)ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కాణ్వా శాంతివనం ప్రాంగణంలోని హరి విశ్వవిద్యాలయంలో "ఖేతీ బచావో అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యత,సమతుల్య ఎరువుల వినియోగం,నీటి పొదుపు పద్ధతులు,సహజ వనరుల సంరక్షణపై అవగాహన కల్పించారు.మట్టి పరీక్ష కిట్ల వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి,నేలలోని పోషకాల స్థితిని గుర్తించి పంట అవసరాలకు అనుగుణంగా ఎరువుల వినియోగాన్ని ఎలా నిర్ణయించాలో వివరించారు. భారతీయ వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ సాయిప్రసాద్,డాక్టర్ బ్రజేంద్ర,డాక్టర్ బందెప్ప,డాక్టర్ పాపారావు,డాక్టర్ ఎస్.కవి రాజు పాల్గొని రైతులతో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై చర్చించారు.హరి విశ్వవిద్యాలయ అధికారి డాక్టర్ నర్సిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని నేల పరీక్షల ఆధారంగా పంటల పోషక నిర్వహణ చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు.వ్యవసాయ భూముల సారాన్ని పరిరక్షిస్తూ ఉత్పాదకతను పెంచడం,ఉత్పత్తి వ్యయాలను తగ్గించడం,పర్యావరణహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాల సాధనలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు,విద్యార్థులు,అధ్యాపకులు,వ్యవసాయ రంగానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పథకంతో సొంతింటి కల సాకారం..

రావోజీ తండా గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం...



**కారేపల్లి,జూన్01(సూర్యరేఖ)** కారేపల్లి మండలం రావోజీ తండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరై పూర్తి చేసుకున్న నూతన గృహానికి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ పథకం ద్వారా పక్కా గృహం లభించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యబాలు మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి అర్హత కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఇందిరమ్మ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యురాలు వాంకుడోత్ పద్మ,లబ్ధిదారులు వాంకుడోత్ శ్రీను కుటుంబ సభ్యులు,గ్రామ కార్యదర్శి కె.అనిల్ కుమార్, గ్రామ పెద్దలు వి.నాగేష్,పి.నాగేశ్వరరావు, శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది,మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొని నూతన గృహ యజమానులను అభినందించారు.

## ఒకే గ్రామం నుంచి అగ్నివీర్ కు ఎంపికైన ముగ్గురు యువకులు




**నారాయణపేట,జూన్01(సూర్యరేఖ):** నారాయణపేట మండలం అభగాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్,నరేందర్,మల్లేష్ అగ్నివీర్ కు ఎంపికయ్యారు.ఒకే గ్రామం నుంచి ముగ్గురు యువకులు దేశసేవకు ఎంపిక కావడంతో గ్రామంలో ఆనందం వ్యక్తమైంది.గతంలో కూడా ఇక్కడ నుంచి పలువురు అగ్ని వీర్ కు ఎంపికైనట్లు గ్రామ పెద్దలు తెలిపారు.మరింత మంది యువతకులు దేశ రక్షణలో చేరాలని వారు కోరారు.

# మైనర్ బాలిక ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
మహిళలు,బాలికలకు రక్షణ కల్పించాలి
సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కె.కాశీనాథ్ డిమాండ్

**నారాయణపేట,జూన్01(సూర్యరేఖ):**నారాయణపేట జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్న మైనర్ బాలిక అశ్విని ఆత్మహత్య ఘటన అత్యంత విషాదకరమైందని,బాధాకరమైందని,ఆందోళన కలిగించేదిగా ఉందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కె.కాశీనాథ్ పేర్కొన్నారు.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ఆయన డిమాండ్ చేశారు.బాలిక కుటుంబ సభ్యులు,బంధువులు,స్థానికులు చేస్తున్న ఆరోపణల ప్రకారం ప్రేమ పేరుతో మోసపోయిన కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నిష్పాక్షికంగా,పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించి,ఎవరి ప్రమేయమైనా ఉన్నట్లు తేలితే వారిపై సంబంధిత చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మైనర్ బాలికల భద్రత,గౌరవం,విద్య,భవిష్యత్తును కాపాడటం సమాజం,ప్రభుత్వం,పోలీసు వ్యవస్థ బాధ్యత అని ఆయన అన్నారు.బాలికలను మోసం చేయడం,వేధించడం,బెదిరించడం,మానసిక ఒత్తిడికి గురిచేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదన్నారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వేగవంతమైన దర్యాప్తు చేపట్టి,అవసరమైన న్యాయ,మానసిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మహిళలు,బాలికలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, విద్యాసంస్థలు,ప్రజా ప్రదేశాలు,గ్రామాలు,పట్టణాల్లో మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.యువతలో,విద్యార్థుల్లో చట్టాలపై,మహిళల గౌరవం,భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. మహిళలు,బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన శిక్షలు అమలు చేయడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలకు




అడ్డుకట్ట వేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం,పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# పుష్కరాల తెలంగాణ అష్టకష్టాల నుంచి అభివృద్ధి దాకా...

**హైదరాబాద్ :** ఆదిలాబాద్ అడవుల నుంచి ఖమ్మం గుమ్మం దాకా, పాలమూరు పల్లెల నుంచి మెతుకుసీమ గడపల దాకా, ఓరుగల్లు కోటల నుంచి హైదరాబాద్ గల్లీల దాకా వినిపించిన ఆకాంక్ష తెలంగాణ. ఇందూరు, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల ప్రజలు అలుపెరగక పోరాడి సాధించుకున్న గడ్డ ఇది. వందల వేలమంది చావును ముద్దాడి, తమ ఊపిరిని ధారపోసి తెచ్చుకున్న స్వరాష్ట్రం త్యాగాల పునాదిపై నిర్మితమైంది. 'మా కొలువులు మాగ్గావాలె' అనే నినాదం ఉవ్వెత్తున ఎగసి, దశాబ్దాల పాటు రగులుతూనే ఉంది. ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం చివరకు 2014 జూన్ రెండో తేదీన సఫలీకృతమై, భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ ఉద్భవించింది. ఈ సువర్ణ అధ్యాయం వెనుక దాగి ఉన్న కీలక ఘట్టాలను, మైలురాళ్లను స్మరించుకోవడం మన బాధ్యత. నిజాం పాలనలో ఉన్న ఈ ప్రాంతం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్‌గా భారత యూనియన్‌లో విలీనమైంది. అనంతరం 1956 నవంబర్ 1న భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంతో విలీనం చేయబడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమైంది. భౌగోళిక, సంస్కృతిక వైవిధ్యం కలిగిన ఈ ప్రాంతం విలీనం కావడం వెనుక ఎన్నో ఆశలు, ఆకాంక్షలు దాగి ఉండేవి. అధికార పంపిణీలో సమతుల్యత కోసం నాటి మేధావులు పెద్ద మనుషుల ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో జనాభా నిష్పత్తి పాటించాలని, తెలంగాణలో స్థిరపడాలంటే 12 ఏళ్ల నివాస నిబంధన ఉండాలని నిర్ణయించారు. కేబినెట్‌లో 40 శాతం మంత్రి పదవులు తెలంగాణకు కేటాయించడం, ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వారైతే ఉప ముఖ్యమంత్రి తెలంగాణ వారై ఉండాలని కచ్చితమైన షరతులు విధించారు.ఈ ఒప్పందాలు కాగితాలకే పరిమితం కావడం తెలంగాణ సమాజంలో తీవ్రమైన అసహనాన్ని, నిరసనను రేకెత్తించాయి. తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా నిధులు పక్కదారి పట్టడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. వశిష్ట భార్గవ కమిటీ వెల్లడించిన గణాంకాల ప్రకారం 1956 నుంచి 1968 మధ్య కాలంలో రూ. 28.3 కోట్ల తెలంగాణ మిగులు నిధులు ఆంధ్రా ప్రాంతానికి మళ్లించబడ్డాయి. ముల్కీ నిబంధనలను కాలరాస్తూ 4500 మంది ఆంధ్రా ఉద్యోగులు తెలంగాణలో పని చేయడం నిరుద్యోగ యువతను ఆవేదనకు గురిచేసింది. ఈ వివక్షపై 1969లో జరిగిన తొలి దశ ఉద్యమం మర్రి చెన్నారెడ్డి సారథ్యంలో రాజకీయ రూపం దాల్చినా, అది ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఈ వైఫల్యం తర్వాత ఉద్యమ తీవ్రత కొంతకాలం తగ్గినట్లు కనిపించినా, నిప్పురవ్వలు లోలోపల రగులుతూనే ఉన్నాయి.కొత్త శతాబ్దంలో తెలంగాణ ఆకాంక్షలు మళ్లీ ఉధృతమయ్యాయి. 2001లో కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రధాన ఎజెండాగా తీసుకుంది. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జతకట్టినప్పటికీ ఆశించిన ఫలితం రాకపోవడంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి టీఆర్ఎస్ వైదొలిగింది. 2006లో



కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి కేసీఆర్ రాజీనామా చేసి, ఉపఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ద్వారా తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి దేశం దృష్టికి తీసుకెళ్లారు. 2008లో కూడా ఇదే ఒరవడిని కొనసాగించడం ద్వారా ఉద్యమ తీవ్రతను చాటారు. ప్రజల నాడిని పట్టుకున్న కేసీఆర్, రాజకీయ ఎత్తుగడలతో ఉద్యమాన్ని మలుపు తిప్పడంలో విజయం సాధించారు.2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమ గమనాన్ని ఒక్కసారిగా మార్చేసింది. 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో' అనే నినాదం మారుమోగుతుండగా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ దీక్షా ఫలితంగా 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం ప్రకటించారు. ఆ తర్వాత సమైక్యాంధ్ర ఉద్యమాలతో పరిస్థితులు సంక్లిష్టంగా మారినా, శ్రీకృష్ణ కమిటీ నివేదిక అనంతరం రాజకీయ పరిణామాలు వేగంగా సాగాయి. చివరకు 2013 అక్టోబర్ 3న కేంద్ర మంత్రివర్గం తెలంగాణ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పార్లమెంటు వేదికగా సుదీర్ఘ చర్చల తర్వాత, 2014 ఫిబ్రవరి 18న లోక్ సభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.మలిదశ ఉద్యమంలో ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించారు. 2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 3 వరకు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. కేసీఆర్ అరెస్ట్‌కు నిరసనగా ఎల్బీ నగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి డిసెంబర్ 3న అమరుడయ్యారు. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన శ్రీకాంతాచారి త్యాగం ఎందరినో కదిలించింది. డిసెంబర్ 23న ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా సీమాంధ్రలో ఉద్యమాలు పెరగడం, అక్కడ ఎంపీలు రాజీనామా చేయడం వంటి పరిణామాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్రియను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా తెలంగాణ సమాజం పోరాటాన్ని కొనసాగించింది.కాంగ్రెస్, బీజేపీ మద్దతుతో పార్లమెంటులో ఆమోదం పొందిన ఈ బిల్లుకు మార్చి 1న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోద ముద్ర వేయడంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. అన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసుకుని 2014 జూన్ 2న తెలంగాణ స్వయంప్రతిపత్తి కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించింది. ఆ రోజు నుంచి నేటి వరకు తెలంగాణ ప్రజానీకం ప్రతి ఏటా జూన్ 2ను ఆవిర్భావ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఏటా అమరవీరుల స్తూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా మారింది. ఈ ఉత్సవాలు కేవలం సంబరాలు మాత్రమే కాదు, సాధించిన ప్రగతిని సమీక్షించుకునే వేదికలు.2026 నాటికి తెలంగాణ పదకొండు ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని, పన్నెండవ ఏట అడుగుపెట్టింది. వేలాది మంది త్యాగధనుల కన్నీటి చుక్కలే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ప్రాణం పోశాయని, ఈ ప్రస్థానం సమున్నతమైనదని గతం చెబుతున్న సత్యం. గడిచిన కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, ఎదుర్కొన్న సవాళ్లు రాబోయే తరాలకు దిక్సూచిగా మారుతున్నాయి. పరిపాలనా సంస్కరణల ద్వారా 33 జిల్లాల ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి వంటివి అద్భుతమైన మైలురాళ్లు. తెలంగాణ కీర్తిని దశదిశలా చాటిచెప్పే దిశగా రాష్ట్ర ప్రగతి నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఈ స్ఫూర్తితోనే భావి తరాలు అభివృద్ధి బాటలో మరింత వేగంగా దూసుకుపోవాలని ఆకాంక్ష.

## ఈనెల 3న డిజిటల్ సభ్యత్వం నమోదుపై అవగాహన



**నారాయణపేట,జూన్01(సూర్యరేఖ):**నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మాజీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మాజీ హోం మంత్రి మహమ్మద్ అలీ నియోజకవర్గం ఇంచార్జ్ రాజీవ్ సాగర్ హాజరు కానున్నట్లు చెప్పారు.అవగహనా కార్యక్రమానికి మండలాల అధ్యక్షులు,సర్పంచ్ లు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

## ఉద్యోగుల నుండి ఈ హెచ్ ఎస్ చందా వసూలు చేయడం మానుకోవాలి

**తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లజాయింట్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్**

**హైద్రాబాద్ :** ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుండి ఒకటిన్నర శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ తిరుగతం ప్రభాకర్ కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో- కన్వీనర్లు ఎస్ దేవేందర్, బత్తుల మురళీధర్ గౌడ్, టి హరి కిషన్ తెలిపారు. సోమవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ స్ట్రగుల్ కమిటీ సమావేశం రాష్ట్ర సమావేశం కమిటీ చైర్మన్ టి ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్లోని రాష్ట్ర కార్యాలయం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు ఎవరు కూడా ఈ హెచ్ ఎస్ చందా ఇవ్వడానికి సుముఖంగా లేరని, ఇది నియమ నిబంధనలకు విరుద్ధమని వారు తెలిపారు. కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాన్ని సార్వజనికం చేయడం అసమంజసమని వారు ఆక్షేపించారు. ఈహెచ్ఎస్ పై పూర్తి స్థాయిలో చర్చ లేకుండా కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల సమ్మతి అని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వర్గాల మనోభావాలకు విరుద్ధంగా, ఉద్యోగుల వాటాగా ఒకటిన్నర శాతం చందా మినహించడం ప్రభుత్వపరంగా జరిగిన పెద్ద పొరపాటని, దానికి ఉద్యోగ వర్గాల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతే నిదర్శనమని వారు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 2006 సంవత్సరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో భావసారుప్యం గల అన్ని సంఘాలతో చర్చించి, విస్తృత సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక మరియు పెన్షనర్ల మనోభావాలు కనుగుణంగా విస్తృత కార్యవర్గం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. జేఏసీ అంటే ఉద్యోగుల ఆకాంక్షలకు ప్రతిరూపమని, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జేఏసీలు అంటే కేవలం భజన సంఘాలుగా, పాలాభిషేకాలు చేసే సంస్థలుగా స్వార్థపరులు తయారు చేశారని, ఇది అత్యంత విచారకరమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ, నేతలుగా చెలామణి అవుతున్న వ్యక్తులు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడంలో ఘోరంగా వైఫల్యం చెందడం వల్లనే, నేడు రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వానికి ఎప్పుడూ లేనంతగా అగాధం ఏర్పడిందని, దానిని సరైన నాయకత్వం ద్వారా పూర్తిగా తొలగించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి వాస్తవ రూపంలో తెలియజేయడం ద్వారా సమస్యలను అధిగమిస్తామని వారు తెలిపారు. ఈహెచ్ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఇది భవిష్యత్తు తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, ప్రభుత్వం పట్ల ఉద్యోగుల వ్యతిరేకతను తారాస్థాయికి తీసుకుని పోతుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి మెజారిటీ ఉద్యోగుల మనోభావాలను గౌరవించి ఈ హెచ్ ఎస్ చందా మినహించడాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరిన వాణి రెడ్డి

**హైద్రాబాద్ :** బీసీ సంక్షేమ సంఘం ఓబీసీ మహిళా అధ్యక్షురాలు వాణి రెడ్డి నేడు తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరారు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వాణి రెడ్డికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాలకు సమన్యాయం జరగడం జరగాలంటే అది కల్వకుంట్ల కవితతోనే సాధ్యమవుతుందన్నారు .టిఆర్ఎస్ పార్టీ పెట్టి పెట్టిన అణతి కాలంలోనే ప్రజాదరణ పొందిన కల్వకుంట్ల కవిత పార్టీ నేడు ప్రజల్లోకి దూసుకెళ్తుందని పేర్కొన్నారు. ఆమెపై రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆరాభిమానాలను తాను ముగ్ధరాల్ని అయి పార్టీలో చేరినట్లు వాణిరెడ్డి తెలిపారు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వాణిరెడ్డి వ్యక్తం చేశారు.

## చేతకాని ప్రభుత్వం

**హైదరాబాద్ :** తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు."చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713